జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 110 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, సోమవారం - 29 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad




## శ్రీశైలానికి భారీగా 4.40 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం



2

రెండు ప్రాజెక్టుల నుంచి వస్తున్న భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది

శ్రీశైలానికి సుమారు 4.40 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.

మరో 13 అడుగుల నీటి మట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుందని అధికారులు

## ఢిల్లీ ఘటనపై స్పందించిన కేటీఆర్..



2లో

ఢిల్లీలో భారీ వర్షాలకు సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మృతిచెందారు

హైదరాబాద్: ఢిల్లీలో భారీ వర్షాలకు సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మృతిచెందారు. ఈ ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా సంతాపం వ్యక్తం చేశారు. "ఢిల్లీలోని వరదల్లో చిక్కుకున్న ముగ్గురు సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల విషాద మరణం గురించి తెలుసుకుని దిగ్భ్రాంతి చెందాను. బాధితుల్లో ఒకరైన తానియా

## బాధ్యతారాహిత్యంగా సీఎం వ్యాఖ్యలు



2


- కేంద్ర ఆర్థిక మంత్రి బాధ్యత వహించాలంటూ సిద్ధరామయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలపై సూటిగా
- ఇందులో రూ.88 కోట్ల అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.
- నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఏమాత్రం బాధ్యత లేకుండా ఆయన మాట్లాడుతున్నారని అన్నారు.

బెంగళూరు: 'వాల్మీకి కుంభకోణం' లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారంనాడిక్కడ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధ్యతారాహిత్యంగా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. వాల్మీకి స్కామ్‌లో బ్యాంకుల ప్రమేయం ఉన్నందున కేంద్ర ఆర్థిక మంత్రి బాధ్యత వహించాలంటూ సిద్ధరామయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలపై సూటిగా నిర్మలా సీతారామన్ స్పందించారు. గిరిజన వాల్మీకి కమ్యూనిటీ సొమ్ములను దారి మళ్లించడమేనా మీరు చెప్పే న్యాయం? అని నిలదీశారు. ఎన్నికల సమయంలో 'న్యాయ్' మిగతా..2లో

# వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యసాయి జిల్లా పర్యటన
- వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు.
- రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున పింఛన్లు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.
- ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి శనివారం బిజీ బిజీగా గడిపారు.
- ఎటువంటి ఆర్భాటాలు లేకుండా వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారన్నారు.
- చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆదివారం ప్రత్యేక సమీక్ష

శ్రీ సత్యసాయి జిల్లా: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యసాయి జిల్లా పర్యటన ఖరారైంది. ఆగస్టు 1వ తేదీన మడకశిర నియోజకవర్గం, గుండుమలలో సీఎం పర్యటించనున్నారు. ఆ రోజు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆదివారం ప్రత్యేక సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు కందికుంట వెంకటప్రసాద్ జిల్లా కలెక్టర్ చేతన్ ఎస్పీ రత్న తదితరులు హాజరయ్యారు.



2లో

మంత్రి సవితా కామెంట్స్..

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున పింఛన్లు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎటువంటి ఆర్భాటాలు లేకుండా వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారన్నారు. సీఎం చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి మంత్రి సవిత ఆదేశించారు. కాగా ఢిల్లీ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతికి బయలుదేరారు. మధ్యాహ్నం 1-50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడనుంచి విజయవాడలోని ఉండవల్లిలోని తన నివాసానికి రోడ్డు మార్గంలో బయలుదేరి వస్తారు. కాగా ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి శనివారం బిజీ బిజీగా గడిపారు. నీతి అయోగ్ భేటీ అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సినవే వచ్చాయని ప్రత్యేకంగా ఏదోఇచ్చారన్నట్లు కొందరు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. పోలవరం, అమరావతి విషయంలో కేంద్రం సాయం చేస్తున్నందున చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవరాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని

# కేసీఆర్-కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు


- తెలంగాణ రాష్ట్రంలో జనం కష్టాల పాలయ్యారని మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు అంటున్నారు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.
- ఎన్నికలలో ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.
- రుణ మాఫీ చేస్తామని చెప్పానని అలాగే రుణ మాఫీ చేశామని తెలిపారు.
- "నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే..



వివరాలు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దివంగత నేత జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా

## ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ మాట తప్పింది: హరీశ్‌రావు



హైదరాబాద్: హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని చెప్పిన కాంగ్రెస్.. నేడు మాట తప్పిందన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైందని పేర్కొన్నారు. 'నో ఎల్ఆర్ఎస్- నో బీఆర్ఎస్' అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇప్పుడు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. గతంలో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రామంలో పాఠశాల లేక నానా ఇబ్బందులు



2లో

- గతేడాది వరకు ఆ గ్రామంలోనే నడిచిన తరగతులు ఈ విద్యా సంవత్సరం నుంచే
- గ్రామంలోని పిల్లలు బడికి వెళ్లి చదువుకోవాలంటే 4 కిలోమీటర్లు నడవాల్సిందే.
- ఇంటికి వచ్చే సరికి రాత్రి ఏడుగంటలు అవుతున్నది.
- దయచేసి మా గ్రా మంలో పాఠశాల ఏర్పాటు చేయండి.

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి మధిర గ్రామమైన పిట్టలవాడకు చెందిన విద్యార్థులు తమ పడుతున్నారు. ఆ గ్రామంలో 70కి పైగా ఇండ్లు ఉండగా.. జనాభా సుమారు 300 మంది పైగానే ఉన్నారు. కానీ అక్కడ అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలు లేవు. గతేడాది వరకు ఆ గ్రామంలోనే నడిచిన తరగతులు ఈ విద్యా సంవత్సరం నుంచే అక్కడ తరగతులను నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మిగతా..2లో

## జగన్‌ని పొగిడిన ప్రధాని మోడీ..



2

- ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, దారుణాలపై జగన్ ఢిల్లీలో ధర్నా చేస్తే ఆయనపై ప్రధానమంత్రి పొగడ్తలు
- ఏపీలో జగన్మోహన్‌రెడ్డి పాలనను మెచ్చుకున్నారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- ప్రధాని మోడీ జగన్‌ని ఓ స్కీమ్ విషయమై ప్రశంసించారు

ఏపీలో జగన్మోహన్‌రెడ్డి పాలనను మెచ్చుకున్నారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.అదేంటి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, దారుణాలపై జగన్ ఢిల్లీలో ధర్నా చేస్తే ఆయనపై ప్రధానమంత్రి పొగడ్తలు కురిపించడం ఏంటి అనుకుంటున్నారా అవును మీరు చదివింది నిజమే.ఏపీ మాజీసీఎం జగన్మోహన్‌రెడ్డిని మిగతా..2లో

## సీఎం సమీక్షలో మహిళలకు ఉచిత బస్సు



2

- మహిళలకు ఫ్రీ బస్సు దిశగా అధికారుల కసరత్తు పూర్తయింది.
- ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు 250 కోట్ల ఖర్చు వస్తుంది అని అంచనా వేస్తున్నారు.
- మరో 125 కోట్ల వరకూ నెలకు ఆర్టీసీ కే ప్రభుత్వం రీఇంబర్సుమెంటు ఇవ్వాల్సి ఉంటుంది.

ఏపీఎస్ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సులు, రవాణా శాఖలో పలు అంశాలపై రేపు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించనున్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ భారత్‌కు తొలి పతకాన్ని అందించారు. మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను కాంస్య పతకాన్ని గెలుపొందారు. ఒలింపిక్స్ పతకం గెలిచిన భారత తొలి మహిళా షూటర్‌గా ఆమె చరిత్ర సృష్టించారు. 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ గెలిచిన తొలి పతకం కూడా ఇదే. మను సాధించిన ఈ పతకంతో భారత్ ఖాతాలో ఇప్పటివరకు అన్ని ఒలింపిక్స్‌లలో కలిపి షూటింగ్ ఈవెంట్‌లో అయిదు పతకాలు చేరాయి.



2లో

ఆదివారం ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో మను భాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్యాన్ని అందుకున్నారు. దక్షిణ కొరియా ప్లేయర్లు జిన్ యే ఓమ్, యేజి కిమ్ వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచి స్వర్ణం, రజత పతకాలను సాధించారు. ఫైనల్లో టాప్-3లో నిలిచిన షూటర్లు మను పతకం గెలిచారిలా... షూటింగ్ ఈవెంట్ ఫైనల్ చాలా ఉత్కంఠ రేకెత్తిస్తుంది. విజేతను నిర్ణయించడానికి మొత్తం 24 షాట్లు అవసరం అవుతాయి. ఫైనల్లో ముందుగా 8 మంది షూటర్లు 10 షాట్‌లు సంధిస్తారు. ఆ తర్వాత ఎలిమినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. 11, 12 షాట్‌లు ఆడిన తర్వాత అందరి కంటే తక్కువ స్కోరు ఉన్న షూటర్ పోటీ నుంచి వైదొలుగుతారు. ఇలా ప్రతీ రెండు షాట్‌ల తర్వాత ఒక్కో షూటర్ అవుట్ అవుతారు. చివరకు 24 షాట్‌లు ముగిశాక టాప్-3లో నిలిచిన వారికి స్వర్ణ, రజత, కాంస్య పతకాలు లభిస్తాయి. మిగతా..2లో

# వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి..)

పోలవరానికి సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. శనివారం, ఇక్కడ శ్రమశక్తి భవన్‌లో కేంద్రమంత్రితో భేటీ అయిన చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన పోలవరం ప్రాజెక్టు మొదటి దశకు అవసరమైన రూ.12,500 కోట్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం వెంటనే ఆమోదించేలా చూడాలని కోరినట్లు చెప్పారు. నవంబర్లో పనులు ప్రారంభించాలనుకుంటున్నామని, ఆ మేరకు నిధులివ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచినట్లు తెలిపారు. 'కొత్త వాల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. దాని నిర్మాణానికి అనుగుణంగా యంత్రాలను తరలించాల్సి ఉంటుందని, ఇదే విషయంపై రాష్ట్ర కేబినెట్‌లో కూడా చర్చించామని, కేబినెట్ నోట్‌ను కేంద్ర మంత్రికి అందించినట్లు చెప్పారు. పోలవరంపై నిధులు ఖర్చు చేసేందుకు ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు ఆమోదం తెలిపిందని, ఇప్పుడది కేంద్ర కేబినెట్ ముందుకు వెళ్లాల్సి ఉందని వివరించారు. 'పోలవరం ప్రాజెక్టులో ముందు డయాఫ్రం వాల్ కొత్తది నిర్మించాలి. ఆ తర్వాత ఎర్త్ కం రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మించాలి. కాఫర్ డ్యాంలు కొంత తగ్గించి.. సీపేజ్ అంతా ఎత్తిపోస్తూ.. వాల్ పూర్తి చేయాల్సి ఉంటుంది. రెండు సీజన్ల కంటే ముందే.. దీనిని కట్టేస్తే ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు వెంటనే చేపట్టవచ్చు. ప్రాజెక్టులో తొలిదశ, మలిదశ అనేవి లేవు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం ఒక్కటే మా లక్ష్యం. చేపట్టాల్సిన పనుల్లో ముందు ఏవి పూర్తి చేయాలనేందుకే దశలుగా పేర్కొంటున్నాం. ప్రాజెక్టు పనులపై మూడు నెలల్లో ఒక నిర్ణయం తీసుకుని పనులు చేపట్టకపోతే.. మరో సీజన్ కూడా కోల్పోయే అవకాశం ఉంది. వరద తగ్గిన వెంటనే పనులు మొదలు పెడితే పనులు కొలిక్కి రావడానికి రెండు సీజన్లు పడుతుంది' అని ఆందోళన వ్యక్తంచేశారు.

# శ్రీశైలానికి భారీగా 4.40 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం

(మొదటి పేజి తరువాయి..)

నాగర్ కర్నూల్ : ఎగువన భాగాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో జూరాల, సుంకేశుల నుంచి అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో ఈ రెండు ప్రాజెక్టుల నుంచి వస్తున్న భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. సుంకేశుల నుంచి 1.40 లక్షల క్యూసెక్కులు, జూరాల నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో శ్రీశైలానికి సుమారు 4.40 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు ఎడమ, కుడిగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి 60,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 872.60 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. మరో 13 అడుగుల నీటి మట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుందని అధికారులు తెలిపారు. నిర్దేశించిన స్థాయి వరకు నీటి మట్టం పెరిగితే ఒకటి, రెండురోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

# సీఎం సమీక్షలో మహిళలకు ఉచిత బస్సు

(మొదటి పేజి తరువాయి..)

మహిళలకు ఫ్రీ బస్సు దిశగా అధికారుల కసరత్తు పూర్తయింది. తెలంగాణ, కర్ణాటక లలో ఫ్రీ బస్సుల అమలును అధ్యయనం చేసి.. అనంతరం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు విధి విధానాలు నిర్ణయించే అవకాశం ఉంది. ఏపీఎస్ఆర్టీసీ లో నిత్యం ప్రయాణించే ప్రయాణికులలో 15 లక్షల వరకూ మహిళలు ఉన్నారు. దాంతో ఉచిత బస్సు ప్రయణానికి నెలకు 250 కోట్ల ఖర్చు వస్తుంది అని అంచనా వేస్తున్నారు. అయితే మహిళలకు ఉచిత బస్సు అమలుకు ప్రభుత్వం నెలకు 25% వరకూ కార్పొరేషన్ కు వదిలేయాలి. మరో 125 కోట్ల వరకూ నెలకు ఆర్టీసీ కే ప్రభుత్వం రీఇంబర్సుమెంటు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో మహిళల ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సీఎం సమీక్షలో మహిళలకు ఉచిత బస్సుపై అన్ని అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# ఢిల్లీ ఘటనపై స్పందించిన కేటీఆర్..

(మొదటి పేజి తరువాయి..)

సోనీ తెలంగాణకు చెందిన అమ్మాయి అని తెలిసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. హైదరాబాద్ సహా అన్ని ఇతర ప్రధాన పట్టణాల్లో వరద నివారణ చర్యలు తీసుకోవాలి" అని తెలంగాణ ప్రభుత్వాన్ని కేటీఆర్ కోరారు.

ఢిల్లీ వరదల్లో తెలంగాణ విద్యార్థిని మృతి.. కేంద్ర మంత్రి దిగ్భ్రాంతి..

పోలీసులు తక్షణ చర్యలు

మరోవైపు.. సెంట్రల్ ఢిల్లీలోని ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించడం, అభ్యర్థులు ఆందోళనలకు దిగడంతో పోలీసులు తక్షణ చర్యలకు దిగారు. స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేటర్‌ను ఆదివారం నాడు అదుపులోనికి తీసుకున్నారు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, బిల్డింగ్ మేనేజిమెంట్, ఆ ప్రాంతంలో డ్రైనేజ్ మేనేజిమెంట్‌కు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సెంట్రల్ ఎం.వర్షవర్ధన్ తెలిపారు. బీఎన్ఎస్‌లోని సెక్షన్ 105, 106(1), 115(2), 35 కింద కేసులు పెట్టామని, ఇంతవరకూ కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను నిర్బంధంలోకి తీసుకుని తదుపరి విచారణ జరుపుతున్నామని చెప్పారు.


పోస్టుమార్టం కోసం ఏర్పాట్లు..

ఓల్డ్ రాజేంద్రనగర్ కోచింగ్ సెంటర్‌లో వరద పోటెత్తి మరణించిన అభ్యర్థులు ముగ్గురిని పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరిని ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లాకు చెందిన శ్రేయా యాదవ్, మరొకరిని తెలంగాణకు చెందిన తాన్యా సోని, మూడో వ్యక్తిని కేరళలోని ఎర్నాకుళంకు చెందిన నెవిన్ డాల్విన్‌గా గుర్తించారు. ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ నుంచి ముగ్గురు అభ్యర్థుల మృతదేహాలను వెలికితీశారు. ముగ్గురునీ గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేసినట్టు డీసీపీ తెలిపారు. అభ్యర్థుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి పంపారు.

అభ్యర్థుల ఆందోళన...

కాగా, అభ్యర్థుల మృతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసలకు దిగిన విద్యార్థులను అడిషినల్ డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ ఆదివారం ఉదయం కలిసి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందారని, ఏ విషయాన్ని తాము దాచిపెట్టమని, చట్టబద్ధంగా అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని, విచారణ జరుగుతోందని చెప్పారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఐఏఎస్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ బాధ్యతారాహిత్యంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్ సైతం ఘటనా స్థలికి వెళ్లి అభ్యర్థుల ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు.

# భారత్‌కు తొలి పతకం అందించిన మను భాకర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన మను భాకర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. 12ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత్‌కు షూటింగ్ విభాగంలో పతకం తెచ్చిపెట్టిన భాకర్‌ని ప్రధాని మోదీ కొనియాడారు. సందర్భంగా ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. విజయం పట్ల దేశమంతటా ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు. మను భాకర్- మోదీ మధ్య ఫోన్ సంభాషణ సాగిందిలా.. మోదీ: మను.. నమస్తే. మీకు శుభాకాంక్షలు. మను: థాంక్యూ సర్. ఎలా ఉన్నారు? మోదీ: మీరు విజయం సాధించారన్న వార్త విన్న తర్వాత ఉత్సాహం, ఆనందంతో ఉప్పొంగిపోతున్నాను. మను: మన క్రీడాకారులు ఇక్కడ రాణిస్తున్నారు సర్. మోదీ: రజతం చేజారినప్పటికీ.. మీరు మన దేశం పేరును నిలబెట్టారు. మీకు రెండు విధాలా క్రెడిట్ దక్కుతోంది. ఒకటి కాంస్యం సాధించడం. రెండు.. ఈ విభాగంలో పతకం తీసుకొచ్చిన తొలి మహిళ మీరే కావడం.

### మను: ధన్యవాదాలు సర్

మోదీ: టోక్యో ఒలింపిక్స్ సమయంలో మీకు పిస్టల్ హ్యాండిచ్చింది. కానీ, ఈసారి మాత్రం అన్ని లోపాలను అధిగమించారు. మను: అవును సర్. ఇంకా మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిలో రాణించేందుకు ప్రయత్నిస్తా. మోదీ: నాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రారంభమే ఇంత బాగుంది. దీంతో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. దేశానికీ పేరు వస్తుంది. తోటి క్రీడాకారులు అందరూ సౌకర్యంగానే ఉన్నారా? అక్కడ అన్ని ఏర్పాట్లు సరిగ్గానే ఉన్నాయా? మను: అవును సర్. అందరూ ఆనందంగా ఉన్నారు. మిమ్మల్ని కూడా గుర్తు చేస్తున్నారు. మోదీ: మన క్రీడాకారులకు అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా మేం కూడా అన్ని చర్యలు తీసుకున్నాం మను: అన్ని బాగున్నాయి సర్. మీ ప్రయత్నాలు ఫలించాయనుకుంటా. మోదీ: మీ అందరి శ్రమ ఫలిస్తుంది. కుటుంబ సభ్యులతో మాట్లాడారా? మీ నాన్న రామ్‌కిషన్ చాలా సంతోషిస్తున్నారు కావచ్చు.. ఆయన మిమ్మల్ని చాలా ప్రోత్సహించారు

# గ్రామంలో పాఠశాల లేక నానా ఇబ్బందులు

(మొదటి పేజి తరువాయి..)

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సిద్దిపేట అర్బన్ మం డలం మందపల్లి మధిర గ్రామమైన పిట్టలవాడలో 20 డబుల్ బెడ్ రూమ్‌లను ప్రభుత్వమే నిర్మించి వారికి అం దించింది. నాడు పిట్టలవాడ గ్రామ ప్రజల కోరిక మేరకు నాటి మంత్రి హరీశ్‌రావు పిట్టల వాడలోని ఓ ఇంట్లో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధన చేయించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో గత సంవత్సరం వరకు తాత్కాలిక పాఠశాలలో తరగతులు నడిచాయి. కానీ ఈ విద్యాసంవత్సరం నుంచి అక్కడ పాఠశాలను తీసివేశారు. దీంతో ఆ గ్రామ విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఏడు గంటలకే మందపల్లిలోని పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లేందుకు సిద్ధమవుతున్న పిట్టలవాడ విద్యార్థులు రోజూ పిట్టల వాడ నుంచి సమీపంలో ఉన్న మందపల్లికి వెళ్లాలంటే సుమారు 4 కి.మీలు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజూ ఉదయం ఏడు గంటలకు బయల్దేరి.. తిరిగి పాఠశాల ముగిశాక రాత్రి ఏడు గంటల వరకు పిల్లలు ఇంటికి చేరుకుంటున్న ట్లు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పిట్టలవాడలో ఒకటో తరగతి నుంచి పదో వరకు చదువుకునే విద్యార్థులు సుమారు 40 నుంచి 50 మంది వరకు ఉన్నా రు. జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునే వారు 20 మంది ఉండగా.. మిగతా వారంతా ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్నారు. ఆ గ్రామంలోని పిల్లలు బడికి వెళ్లి చదువుకోవాలంటే 4 కిలోమీటర్లు నడవాల్సిందే. గ్రామంలో పాఠశాల లేక వేరే పాఠశాలకు వెళ్లాలంటే రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమీప గ్రామంలోని పాఠశాలకు వెళ్లాలంటే ఎండకు, వానకు సం బంధం లేకుండా రోజూ (రానుపోనూ కలిపి మొత్తం 8 కి.మీటర్లు) నడిస్తే తప్ప వెళ్లలేని పరిస్థితి.

రోజూ 4 కి.మీలు నడిచి వెళ్తున్నాం

రోజూ మందపల్లిలోని పా ఠశాలకు వెళ్లాలంటే అటు నాలుగు, ఇటు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్తు న్నాం. చాలామంది చిన్న పిల్లలు ఉన్నారు. వారంద రూ అంతదూరం నడిచి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. దయచేసి గ్రామంలో తిరిగి పాఠశాలను ప్రారంభించాలి.

అఖిల, తొమ్మిదో తరగతి, పిట్టలవాడ

నడిచి వెళ్లాలంటే చాలా ఇబ్బంది

రోజూ ఉదయం ఏడు గం టలకు స్కూల్‌కు బయల్దేరి వెళ్తున్నాం. ఇంటికి వచ్చే సరికి రాత్రి ఏడుగంటలు అవుతున్నది. దయచేసి మా గ్రా మంలో పాఠశాల ఏర్పాటు చేయండి. రోజూ అంతదూరం నడిచి పాఠశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది.

సుగుణ, ఏడో తరగతి, పిట్టలవాడ

### పాఠశాల ఏర్పాటు చేయండి

గతేడాది వరకు గ్రామంలో నే బడి నడిచింది. ఈ ఏడా ది దాన్ని తీసివేయడంతో ఉపాధ్యాయులు రావట్లే దు. గ్రామంలోని పిల్లలు నాలుగు కిలోమీటర్లు నడి చి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం మీదుగా బస్సులు కూడా లేవు. చాలా మంది చిన్న పిల్లలు ఉన్నా ఒక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం లేదు. అధికారులు స్పందించి పాఠశాల ఏర్పాటు చేయాలి

# పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన మను భాకర్

(మొదటి పేజి తరువాయి..)

ఫైనల్లో మను భాకర్ ఆట ఎలా సాగిందంటే, మొదటి 10 షాట్లు ఆడిన తర్వాత 100.3 పాయింట్లతో ఆమె మూడో స్థానంలో నిలిచారు. 12వ షాట్ తర్వాత 121.2 పాయింట్లు, 14వ షాట్ తర్వాత 140.8 పాయింట్లు, 16వ షాట్ తర్వాత 160.9 పాయింట్లు, 18వ షాట్ తర్వాత 181.2 పాయింట్లు, 20వ షాట్ తర్వాత 201.3 పాయింట్లు, 22వ షాట్ తర్వాత 221.7 పాయింట్లు సాధించారు. ఈ దశలో 221.8 పాయింట్లు సాధించిన కిమ్ తదుపరి రెండు రౌండ్లకు అర్హత సాధించారు. మను ఎలిమినేట్ అయ్యారు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. విజేతగా నిలిచిన జిన్ యే 243.2 పాయింట్లు, రన్నరప్ కిమ్ యేజి 241.3 పాయింట్లు సాధించారు.

### మను భాకర్ ఫైనల్లో 24 షాట్లలో సాధించిన స్కోర్లు

గతంలో ఏం జరిగింది?



టోక్యో ఒలింపిక్స్‌లో మను భాకర్ గన్ మొరాయించి ఆమెకు వేదనను మిగిల్చింది. ఎన్నోఅంచనాలతో టోక్యోకు వెళ్లిన ఆమె, కీలక సమయంలో గన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో తీవ్ర నిరాశతో పతకం లేకుండా తిరిగొచ్చారు. కానీ, పారిస్ ఒలింపిక్స్‌లో 22 ఏళ్ల మను భాకర్ పిస్టల్ గర్జించింది. తాజాగా పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించి మను భాకర్ గత ఒలింపిక్స్ తాలూకూ చేదు జ్ఞాపకాలను చెరిపేసుకున్నారు. మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ ఫైనల్‌కు దూసుకెళ్లి, 20 ఏళ్ల తర్వాత భారత్ నుంచి ఒలింపిక్స్ వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్‌కు చేరిన తొలి మహిళా షూటర్‌గా ఘనత సాధించారు. 2004 ఏథెన్స్ క్రీడల్లో 10మీ. ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత షూటర్ సుమా షిరూర్ ఫైనల్ చేరారు. బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి. పారిస్‌లో 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో పోటీ పడిన మను భాకర్ భారత తొలి మహిళా షూటర్‌గా ఘనత అలాగే, ఒలింపిక్స్‌లో 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్ చేరిన భారత తొలి మహిళా షూటర్‌గా కూడా మను రికార్డులకెక్కారు. ఫైనల్‌కు వెళ్లడమే కాకుండా పతకాన్ని కూడా అందుకున్నారు. మను భాకర్ స్వస్థలం హరియాణాలోని గొరియా. షూటింగ్ క్రీడాంశంలో శనివారం 10మీ. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పోటీపడిన భారత జోడీలు, పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్‌లో పాల్గొన్న భారత ఆటగాళ్లు నిరాశపరిచిన చోట మను భాకర్ తన పిస్టల్‌తో సత్తా చాటారు. మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను భాకర్ 580 పాయింట్లు సాధించి టాప్-3లో నిలిచారు. ఈ ఒలింపిక్స్‌లో మను భాకర్ మహిళల 25మీ. పిస్టల్ ఈవెంట్‌తో పాటు, 10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్, 10మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లలో పాల్గొంటున్నారు.

# కేసీఆర్-కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

(మొదటి పేజి తరువాయి..)

ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డి సేవలు కొనియాడారు. తాజా రాజకీయ పరిణామాలు, సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీల ప్రస్తావన కూడా తెచ్చారు. ఇదే వేదికగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

కేసీఆర్ కుటుంబానికే కష్టం..

కేసీఆర్ అసెంబ్లీకి రారని కేటీఆర్ అంటారని.. కానీ మరుసటి రోజు పొద్దున్నే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారన్న విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. వారిద్దరి మధ్య సయోధ్య లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జనం కష్టాల పాలయ్యారని మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు అంటున్నారు.. కానీ నిజానికి కేసీఆర్ కుటుంబమే కష్టాల పాలయిందని చెప్పుకొచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రుణ మాఫీ చేస్తామని చెప్పానని అలాగే రుణ మాఫీ చేశామని తెలిపారు. జూలై 31 లోపు లక్షన్నర రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఆగస్టు 12లోపు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తామంతా కలిసి తిరిగి కార్యకర్తలను, నాయకులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం ..

మరోవైపు.. దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళు లు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు.



కల్వకుర్తిని అభివృద్ధి చేస్తా..

జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశారు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పానని వివరించారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆమనగల్లులో డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నేను నల్లమల బిడ్డనే..

"నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే.. నా ఎదుగుదలకు దోహదం చేసిన కల్వకుర్తి, నల్లమలను ఎప్పటికీ మరచిపోలేను. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి.. వారి జీవితం.. సిద్ధాంతాలు చాలా ఆదర్శవంతం. జైపాల్ రెడ్డి అప్పటి స్పీకర్ మీరా కుమార్‌కు చెప్పి మూడ్ ఆఫ్ ది హౌస్‌తో తెలంగాణ ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్రానికి ఎవరు సీఎం అవుతారో చెప్పనందున 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. అప్పట్లో సీఎంగా జైపాల్ రెడ్డి పేరును ప్రకటించి ఉంటే తప్పక గెలిచేది. కానీ ఇప్పుడు కల్వకుర్తి మనిషిని సీఎంగా నేను వచ్చాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బాధ్యతారాహిత్యంగా సీఎం వ్యాఖ్యలు

(మొదటి పేజి తరువాయి..)

అంటూ వాళ్ల (కాంగ్రెస్) మాట్లాడతారని, ఎస్సీ, ఎస్‌సిటీలకు వాళ్లు చేసిన న్యాయం ఇదేనా? అని ప్రశ్నించారు. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్ కార్పొరేషన్‌లో రూ.187 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిద్ధరామయ్య ప్రభుత్వం ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఇందులో రూ.88 కోట్ల అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. సిద్ధరామయ్య వాస్తవాలను దాచిపెట్టి కేవలం ఒక జాతీయ బ్యాంకుకు చెందిన అధికారుల ప్రమేయం ఉందనే కారణంతోనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

పూజా కేద్కర్‌పై డీఓపీటీకి నివేదిక సమర్పించిన ఏకసభ్య కమిటీ కేంద్రంపై నిందవేసే ప్రయత్నం...

బ్యాంకుల ప్రమేయం ఉన్నందున కేంద్ర ప్రభుత్వమే వాల్మీకి స్కామ్‌కు బాధ్యత వహించాలని సిద్ధరామయ్య ఇటీవల వ్యాఖ్యానించారు. దీనిపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఏమాత్రం బాధ్యత లేకుండా ఆయన మాట్లాడుతున్నారని అన్నారు. "మీ మంత్రి రాజీనామా చేశారు. ప్రైవేటు అకౌంట్లలోకి సొమ్ములు మళ్లించారని మీ వాళ్లే చెబుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. వాల్మీకి కుంభకోణానికి సంబంధించి బ్యాంకు అధికారులపై చర్యలు ఇప్పటికే తీసుకున్నామని, వారిపై తదుపరి చర్యలు కూడా ఉంటాయని చెప్పారు. ఎవరినీ తాము కాపాడే ప్రసక్తే ఉండదన్నారు. వాల్మీకి స్కామ్ ఆరోపణలపై కర్ణాటక మంత్రి రాజీనామా చేయడాన్ని ప్రస్తావిస్తూ, ఎవరి పర్యవేక్షణలో ఇది జరిగింది? ఆరోపణలను తప్పించుకునేందుకా? అసలు కుంభకోణం జరగనే లేదని చెప్పేందుకా? అని నిలదీశారు. సిద్ధరామయ్య ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ డబ్బులు అక్రమంగా ట్రాన్స్‌ఫర్ అయిన విషయం ఆయనకు తెలియకపోవడం విడ్డూరమన్నారు. అధికారులపై బ్యాకు ఇప్పటికే చర్యలు తీసుకుందన్నారు. ఇందులో మంత్రి ప్రమేయం ఏమిటి? ఆర్థిక మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి అక్రమంగా నిధుల బదలాయింపు జరుగుతున్నా ఎందుకు ఆపలేకపోయారు? అని ప్రశ్నించారు.

అసలు స్కామ్ ఏమిటి?

వాల్మీకి కార్పొరేషన్ అకౌంట్స్ సూపరింటెండెంట్ చంద్రశేఖరన్ పి ఆత్మహత్య చేసుకోవడంతో ఈ కుంభకోణం వెలుగుచూసింది. నిధుల వ్యవహారం, కార్పొరేషన్ పాత్ర, బ్యాంకు అధికారుల ప్రమేయంపై ఆయన సూసైట్ నోట్‌లో వివరంగా రాశారు. వాల్మీకి కార్పొరేషన్‌కు చెందిన రూ.187.33 కోట్లు వివిధ అకౌంట్లలో ఉంచారు. ఇందులో రూ.40 కోట్లు ప్రభుత్వ ట్రెజరీలో ఉన్నాయి. ఈ మొత్తాన్ని ఎంజీ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కు మళ్లించారు. మొత్తం రూ.187.33 కోట్లలో రూ.88.63 కోట్లు తెలంగాణలోని కనీసం 217 బ్యాంకు అకౌంట్లకు అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ కుంభకోణంపై విచారణ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కర్ణాటక మాజీ మంత్రి బి.నాగేంద్రను అరెస్టు చేసింది.

# జగన్‌ని పొగిడిన ప్రధాని మోడీ..

(మొదటి పేజి తరువాయి..)

ప్రధాని పొగడ్తలతో ముంచెత్తారు.ఇంతకీ జగన్‌ని ప్రధాని మోడీ ప్రశంసించింది ఎక్కడో తెలుసా నీతి ఆయోగ్ సమావేశంలో. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలి అనే ఉద్దేశమే ప్రధాన అజెండాగా వివిధ రాష్ట్రాల సీఎంలతో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రధాని మోడీ జగన్‌ని ఓ స్కీమ్ విషయమై ప్రశంసించారు.భారత్ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా 5 అంశాలపై ఫోకస్ పెట్టాలని ప్రధాని మోదీ సీఎంలను కోరారు. తాగునీరు, ఎలక్ట్రిసిటీ, హెల్త్ కేర్, విద్య,భూమి%ా%.ఈ ఐదు అంశాలపై అన్ని రాష్ట్రాలూ ఫోకస్ పెట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు విజన్ డాక్యుమెంట్‌తో వచ్చాయనీ, మరికొన్ని రెడీ చేస్తున్నాయనీ, మొత్తంగా అన్ని రాష్ట్రాలూ దీన్ని అమలు చెయ్యాలని కోరారు.కాగా నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ.. 5 అంశాలను ప్రస్తావిస్తూ.. అందులో ఒకటైన హెల్త్ కేర్ గురించి మాట్లాడారు.హెల్త్ విషయంలో పలు రాష్ట్రాలు అమలుచేస్తున్న, చేసిన పథకాలను ప్రస్తావించారు. వాటిలో ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను మోడీ మెచ్చుకున్నారు.వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఇలాటి పథకం వలన ప్రజలకు వైద్యం చేరువ అవుతుందనీ చెప్తూ అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు కావాలని ఆకాంక్షించారు మోడీ.ప్రస్తుతం ఏపీ ప్రభుత్వంలో భాగమైన జనసేన ప్రతిపాదించిన స్కిల్ సెన్సెస్‌పై కూడా నీతి ఆయోగ్ పాజిటివ్‌గా స్పందించింది. ఇప్పుడు యువతకు కావాల్సింది ఇదే అనే అభిప్రాయానికి వచ్చింది. ఈ క్రమంలో జనసేన ప్రతిపాదనకు మంచి మార్కులు పడినట్లైంది.ఇక ఉచిత పథకాలపై ప్రధాని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలకు మనీ ఇవ్వడం



ద్వారా ప్రయోజనం ఉండదన్న ప్రధాని మోదీ.. దాని బదులు గుడ్ గవర్నెన్స్ ఇస్తే, అది వారికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందాయి.మధ్యవర్తుల సాయం లేకుండా మోసాలకు అవకాశం లేకుండా లబ్ధిదారులకు మేలు చేకూర్చిన ఘనత ఆయనది.వైద్యారోగ్య శాఖపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారు జగన్మోహన్‌రెడ్డి.వైద్యశాఖ అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పిన ఆయన తాను సీఎంగా ఉండగా ప్రయోగాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ మంచి మైలేజీ తీసుకువచ్చింది. వాలంటీర్ల ద్వారా పెన్షన్‌లను నేరుగా గడప వద్దకే చేరవేసిన విధంగా వైద్యాన్ని కూడా ఇళ్ళ వద్దకే తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కింది.అప్పట్లో ఊరూరా నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లు జాతరను తలపించాయి.వైద్యం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన అవసరం లేకుండా వైద్యులను గ్రామాలకే తీసుకువచ్చి ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేసి మందులను అందించారు.ఇప్పుడు వైసీపీ అధికారంలో లేకపోయినా ఈ పథకం మళ్ళీ అమల్లోకి వస్తే బాగుండని పల్లెజనాలు కోరుకుంటున్నారు.

# సింగరేణి యాజమాన్యంది పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉంది.....

-సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు వైద్యం అందించలేని దుస్థితిలో ఉందా...?

-అందించిన వైద్యానికి డబ్బులు వసూలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం.....

-ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ డిమాండ్...



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు పేరు గొప్ప ఊరికి దిబ్బలాగా ఉంది. దాన,ధర్మాలకు పెట్టింది పేరుగా నిలుస్తున్న యాజమాన్యం సంస్థలో పనిచేస్తున్న గని కార్మికులకు వైద్యం అందించినందుకు గాను డబ్బులు వసూలు చేస్తున్న వైనం గని కార్మిక వర్గాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేస్తున్నది. తమ జీవితకాలం పాటు సంస్థకు తమ రక్తాన్ని దార పోసి పదవీ విరమణ పొందిన, గని కార్మికులకు సైతం డబ్బులు వసూలు చేయడం సింగరేణి యాజమాన్య మానవతా విలువలకు పూర్తి నిదర్శనం, నిజంగా ఈ వ్యవహారం ప్రపంచంలో ఏ పవిత్రములో పనిచేస్తున్న కార్మికులకు కూడా రాదేమో...? 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి సింగరేణి సంస్థలో మాత్రమే అది సాధ్యం అని సింగరేణి భావిస్తుంది. మెడికల్ కాలేజీలకు, హైదరాబాదులో వీధి దీపాలు పెట్టేందుకు, హైదరాబాదులో సీసీ కెమెరాలు పెట్టేందుకు, గతంలో ఇడుపులపాయలో చెట్లు పెట్టేందుకు, భూనిర్వాసితులకు తప్ప ఇతర ప్రాంతాలు అభివృద్ధి చేసేందుకు, పోలీస్ స్టేషన్లో గెస్ట్ హౌస్ లు, నిర్మించేందుకు, ప్రతి ఏటా ఎమ్మెల్యేలకు మంత్రులకు నిధులు కేటాయించేందుకు, ప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త పథకాలకు సైతం నిధులు సమకూర్చేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్ల రూపంలో వేల కోట్ల రూపాయలను అప్పజెప్పుతున్న సింగరేణి యాజమాన్యం తమ సంస్థలో పనిచేస్తున్న పని చేసిన కార్మికులకు వైద్యం అందించినందుకు డబ్బులు వసూలు చేయడం అత్యంత దుర్మార్గమైన విషయం, దీనిని అన్ని సంఘాలు తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉన్నది. దీనిపై గుర్తింపు సంఘం కూడా తమ వైఖరిని వెల్లడించాల్సిన అవసరం ఉన్నది. యాజమాన్యాన్ని తీవ్రంగా నిలదీయాల్సిన అవసరం ఇది. గని కార్మికులంతా ఈ చర్యను వ్యతిరేకించాల్సిందిగా, యాజమాన్య బాధ్యతను గుర్తు చేసే విధంగా పోరాడాల్సిందిగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు పిలుపునిస్తోందనీ ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర నాయకులు తోకల రమేష్ తెలిపారు.

## జీడీకే.టు ఇంక్లైన్ 3 సీమ్, 30 లెవల్ లో,రూప్ పా ల్, పై సేఫ్టీ అధికారి పూర్తి నిర్లక్ష్యం మే ప్రమాదానికి ప్రధాన కారణం..!

-డీజీఎంఎస్. చేవెంటనే విచారణజరిపించాలి..?

-2వ. స్విఫ్ట్ లో ప్రమాదం రూపాల్ అయిందంటే

-మొదటి షిఫ్ట్ చెకప్ చేయలేదన్నమాటే కదా..?

-అండర్ గ్రౌండ్ లో సేఫ్టీని గాలికి వదిలేసిన యాజమాన్యం..?

-కడారి సునీల్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ....



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** రామగుండం ఆర్జీ వన్ లో శనివారం టూ ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ మైన్ లో రెండవ స్విఫ్ట్ లో జరిగిన 3 సీమ్ 30లెవెల్ లో రూపాల్ ఐ ముగ్గురు కార్మికులు సంపత్ ,నోయల్, శంకర్ లు తీవ్ర గాయాల పాలై ప్రాణాపాయ స్థితి లో కొట్టుమిట్టాడుతుండడం సింగరేణి యాజమాన్యం రక్షణ శాఖ సేఫ్టీ ఆఫీసర్ పూర్తి నిర్లక్ష్యం ప్రధాన కారణమని, ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆరోపించారు.రెండవ స్విఫ్ట్ లో రూపాల్ అయిందంటే మొదటి స్విఫ్ట్ చెకప్ చేయనట్టే కదా మొదటి షిఫ్ట్ విధులు ముగించుకున్న తర్వాతే కదా సెకండ్ రెండవ షిఫ్ట్ కార్మికులు లోనికి వెళ్తారు. త్రీ సిమ్ 30 లెవెల్ లో రూపల్ కు సింటమ్స్ కనబడతాయి కదా సింగరేణి యాజమాన్యం రక్షణ పై సేఫ్టీ పై కార్మికుల ప్రాణాలపై శ్రద్ధ పూర్తిగా నిర్లక్ష్యం, కనబడు తుందన్నారు.తరచుగా రామగుండం రీజియన్ లో అండర్ గ్రౌండ్ ఓపెన్ కాస్ట్ లలో వరుస జరుగుతున్న ప్రమాదాలు చూస్తుంటే సింగరేణి యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యమే కనబడుతుందని, డిజిఎంఎ చే టు ఇంక్లైన్ యాక్సిడెంట్ పై పూర్తి విచారణ జరిపి, రక్షణ శాఖ అధికారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు, లేనిపక్షంలో హ్యూమన్ రైట్స్ ఫోరమ్స్ హై కోర్ట్ గౌరవ జస్టిస్ లకు రిపోర్ట్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లిలిలి



**జూలై 28 జనం రిపోర్టర్ :**ఆదివారం రోజు మండలంలోని రామంజపూర్ గ్రామానికి చెందిన ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య తల్లి లచ్చుమ్మ మృతిచెందగా పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే వెంకటాపూర్ మండల కేంద్రం మృతి చెందన కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళలా ఆదుకుంటామని జిల్లా గ్రంథాలయమాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పోషాల వీరమల్లు కో ఆప్షన్ మహమ్మద్ జహీర్ పాషా గ్రామ కమిటి అధ్యక్షుడు నర్రా భద్రయ్య రవీందర్ ప్రభాకర్ పోషలు అలిమియ రాజ్ కుమార్ రాజయ్య తుదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఖని లో సిపిఐ నిరసన.....

### సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టకపోతే హెచ్ కె ఆర్ టోల్ గేట్ వద్ద ఆందోళనలు ఉధృతం చేస్తాం.....

### సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్....




రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :**గోదావరిఖని లోని ప్రధాన రహదారి అయిన నాలుగు లైండ్ల రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని సరిగా చేపట్టకపోవడం వలన నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఐ నగర కార్యదర్శి అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండు సమీపంలోని సర్వీసు రోడ్డు వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ లతో కలిసి మాట్లాడుతూ. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహించిన మూలంగా వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెచ్ కె ఆర్ కంపెనీ ఇప్పటికైనా సర్వీసు రోడ్లను వెంటనే పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. 2014లో రాజీవ్ రాజీవ్ రహదారి నిర్మాణపు పనులు పూర్తి చేసి దాదాపు పది సంవత్సరాలు కావస్తున్న సర్వీస్ రోడ్లను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. గోదావరి బ్రిడ్జి నుండి రామగుండం తహసిల్దార్ కార్యాలయం వరకు సర్వీస్ రోడ్లు అక్కడక్కడ చేపట్టి వదిలివేశారని వారన్నారు. స్థానిక బస్టాండ్ ఏరియాలో సర్వీసు రోడ్డు గుంతల మయంగా మారి వర్షపు నీటితో నిండి వాహనదారులు అట్టి గుంతల్లో పడిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ రహదారిపై సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయకుండానే హెచ్ కె ఆర్ సంస్థ బసంత్ నగర్ సమీపంలో టోల్ గేట్ ను ఏర్పాటు చేసి, కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని సర్వీసు రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టకపోతే భవిష్యత్తులో టోల్ గేట్ ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో సంబంధిత అధికారులు వెంటనే చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, బి కనకయ్య, వై.లెనిన్,పడాల కనకరాజు,ఆసాల నవీన్, శివ, గుంపుల కుమార స్వామి,జయపాల్ రెడ్డి ,జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన . ములుగు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు



**జూలై 28 జనం రిపోర్టర్ :**ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ మాజీ ఎంపీపీ బుర్ర రజితఅత్తమ్మ మృతి చెందాగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు కాంగ్రెస్ పార్టీ బుర్ర రజిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటదని కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ముస్నిపెల్లి కుమార్ గౌడ్,వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్, సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బోల్తా ముగ్గురు మృతి పలువురికి గాయాలు



**జూలై 28 జనం రిపోర్టర్ :** రేపల్లె నియోజకవర్గం నగరం మండలం గట్టువారి పాలెం నాకు చెందిన గట్టు వెంకటేశ్వరమ్మ యానిమేటర్గా విధులు నిర్వహిస్తూ ఓకాకుమాను మండలం కొండపాటూరు గ్రామం పోలేరమ్మ తల్లి గుడిలో మొక్కు తీర్చుటకు బంధువుల్ని ఆహ్వానించడం జరిగింది. వెంకటేశ్వరమ్మ కుటుంబం ఉదయాన్నే గుడికి చేరుకొని ఉదయాన్నే ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో వెంకటేశ్వరమ్మ ఆహ్వానం మేరకు అల్లూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ను మాట్లాడుకొని గట్టువారిపాలెం నుండి కొండపాటూరు ప్రయాణిస్తున్న క్రమంలో దమ్మినవారిపాలెం గ్రామ మలుపులో బస్సు ని తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడింది ఈ ప్రమాదంలో 11 మందికి గాయాలవగా ముగ్గురు మరణించారు. బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ ప్రమాద స్థలానికి చేరుకొని అందరినీ 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. 0596 ఆటో ద్వారా మృతదేహాలను తరలించారు గది నందు భద్రపరిచారు. ప్రమాద సంఘటన గురించి తెలుసుకొని జాయింట్ కలెక్టర్ సుబ్బారావు, డిటి శ్రీదేవి, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ ఏరియా వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి సూపర్నెంట్ సిద్ధార్థ కు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ సుబ్బారావు క్షతగాత్రుల బంధువులు నుంచి ప్రమాదం గల కారణాలు తెలుసుకున్నారు.,,,,,

## విలేజ్ రాంగుండం నుండి లింగాపూర్ వరకు చెట్ల పొదలను తొలగించిన- బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి.....



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** అంతర్గాం మండలం కేంద్రంలోని లింగాపూర్ గ్రామం నుండి విలేజ్ రామగుండం ప్రధాన రహదారి ప్రక్కన చెట్లపొదలతో ఆ దారి నుండి వచ్చే ప్రయాణికులకు రాకపోకలకు రాత్రి ,పగలు ఇబ్బందులకు గురవుతున్నారని, తెలుసుకున్న బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి .లింగాపూర్ గ్రామంలోని బిజెపి నాయకులు గుండు తిరుపతి కి సమాచారం అందించి వెంటనే ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్టు పొదలను తొలగించమని చెప్పడంతో, లింగాపూర్ గ్రామ బిజెపి నాయకులు గుండు తిరుపతి ,శ్రీకాంత్ ,సంతోష్, సత్తయ్య వీరు దగ్గర ఉండి జెసిబి సహాయంతో ప్రయాణికులకు రాత్రి , పగలు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆదేశానుసారం వెంటనే చెట్ల పొదలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, పాలకుర్తి తాజా మాజీ జడ్పిటిసి కందుల సంధ్యారాణి కి విలేజ్ రామగుండం, లింగాపూర్ గ్రామ ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ బిజెపి నాయకులు గుండు తిరుపతి, శ్రీకాంత్ ,సత్తయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ కమ్యూనిస్టు కామ్రేడ్ తరిమిల నాగిరెడ్డికి విప్లవ జోహార్లు




**జూలై 28 జనం రిపోర్టర్ :**భారత విప్లవోద్యమ ప్రముఖ నాయకులలో ఒకరైన కామ్రేడ్ తరిమిల నాగిరెడ్డి 48 వ వర్ధంతిని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రేపల్లె కమిటీ ఆధ్వర్యంలో 13 వ వార్డు గాంధీనగర్ లో ఆదివారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మేకల ప్రసాద్ సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ సామ్రాజ్యవాదులకు 49 సంవత్సరాల క్రితమే తాకట్టు పెట్టబడినదని నాగిరెడ్డి చెప్పారని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రపంచ బ్యాంక్ డబ్ల్యుటివో, ఐఎంఎఫ్ విధానాలు అమలవుతున్నాయని అన్నారు ఈ విధానాల వలన వ్యవసాయరంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు సన్న, చిన్న కారు, కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాదుల దయాదాక్షణ్యాలకు వదిలి వేసినారు అని అన్నారు, దేశీయ పాలకులు సామ్రాజ్యవాద దేశాల కి తొత్తులుగా మారినారని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి దేశ శ్రామిక వర్గానికి ఉపాధి చూపించవలసిన పాలకులు దేశ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించినారని మండిపడ్డారు. నిరుపేదలు పేదలు సాపేక్ష పేదలు సంఖ్యా నానాటికి పెరుగుతుందని వాస్తవం బట్టబయలు అయిందని అన్నారు .ప్రభుత్వ విద్యా రంగం కూనరిల్లుతోంది. దేశంలో విద్యను అభ్యసించి డిగ్రీలు పొందిన యువతీ యువకులు వారి చదువుకు తగిన ఉపాధి లభించక అలమటిస్తున్నారని అన్నారు. నూతన ఆర్థిక విధానాలు పారిశ్రామిక విధానాలు దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో విఫలమవుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు తలపల మల్లయ్య , రేపల్లె నాయకులు టి శివ నాగులు , ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు శివపార్వతి, సిహెచ్ చెంచయ్య పాల్గొని మాట్లాడినారు...

## మైనార్టీల అభివృద్ధి కోసం 33 కోట్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.....

### కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతర్గాం మండల మైనార్టీ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన- కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్....



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** అంతర్గాం మండల కేంద్రంలోని టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .తెలంగాణ సర్కార్ అసెంబ్లీలో మైనార్టీ అభివృద్ధి కోసం స్థానిక తెలంగాణ 2024, 25 వార్షిక బడ్జెట్ లో భాగంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మైనార్టీ శాఖ కు 3వేల 3 కోట్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ కి రామగుండం నియోజకవర్గ మైనార్టీ సోదర సోదరీమణుల తరపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహారాజ్ ఉద్దీన్ తెలిపారు.

## జిడికె 2వ. ఇంక్లైన్ లో జరిగిన గని ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి....

-ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికుల కు మెరుగైన వైద్యం అందించాలి....

-ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ డిమాండ్...



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే టూఇంక్లైన్ లో శనివారం రెండవ షిఫ్ట్ లో జరిగిన గని ప్రమాదంలో, తీవ్రంగా గాయపడిన కార్మికుల ను గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీరిని ఆదివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు. అదేవిధంగా ఇట్టి గని ప్రమాదానికి కారకులైన అండర్ మేనేజర్ పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని మైనింగ్ సర్దార్ చెప్పినా వినకుండా అండర్ మేనేజర్ భరత్ ముగ్గురు కార్మికుల తో బలవంతంగా పనులు చేపట్టడం, ఇట్టి ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి చేయాలని గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లో జరిగిన సేఫ్టీ ట్రపార్టీయేట్ సమావేశంలో అధికారులకు ఏఐటియుసి యూనియన్ చెప్పినప్పటికీ ని సింగరేణి లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన



పేర్కొన్నారు. ఇట్టి ప్రమాదం గని అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని గని కార్మికులు తెలిపారని ఆయన అన్నారు. ఇట్టి ప్రమాదం విషయం లో సి అండ్ ఎం డి, డైరెక్టర్ ఫా మరియు జనరల్ మేనేజర్ దృష్టికి



ఏఐటియుసి తీసుకెళ్లి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, పిట్ సెక్రటరీ పర్లపెల్లి రామస్వామి, నాయకులు మిట్ట శంకర్, పి.నాగేంద్ర కుమార్, గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్ కుమార్, వేముల అశోక్, సదా మల్లేశ్, పంచిక సదయ్య, నాయిని శంకర్, ఆరెళ్ళి రాజేశ్వరరావు, చెప్యాల భాస్కర్, పెరుమాండ్ల రమేష్ గౌడ్, పొన్నం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు చీదురు మల్లిక కుటుంబానికి పరామర్శ....



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :** స్థానిక గౌతమ్ నగర్ శాంతినగర్ కు చెందిన చీదురు మల్లిక(80) ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఎన్ టి పి సి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి, మృతురాలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని, బాధలో ఉన్నవారికి మనోధైర్యం నింపాలని, విలువలతో కూడిన మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌర హక్కుల సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ జిఏవి ప్రసాద్, సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంతరావు, మాదరవేణి మధు, చీమల ఆనంద్, దొడ్డే శ్రీనివాస వర్మ, జిమ్మిడి అశోక్, అజయ్, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, మృతురాలు కుటుంబ సభ్యులు చీదురు విద్యాదర్, సరస్వతి, హేమంత్ ,కిరణ్మయి , సరళ ,లత తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చర్యల నిర్లక్ష్యంతో అర్జి1, 2 ఇంక్లైన్ లో ముగ్గురు కార్మికులకు గాయాలు...

### అర్జి1, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ సిఐటియు...



రామగుండం **జూలై 28 జనం రిపోర్టర్ :**జిడికె-2 ఇంక్లైన్ సెకండ్ షిఫ్ట్ లో మూడవ సీమ్ 30వ. లెవెల్ లో బండ కూలి, సంపత్, నోయల్, శంకర్ కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయని, తెలిసిన వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి సిఐటియు బృందం వెళ్లి పరదర్శించడం జరిగిందని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ప్రమాదం జరగడానికి రక్షణ అధికారుల నిర్లక్ష్యమే స్పష్టంగా కనబడుతునదని, రామగుండం రీజన్లో వరుస ప్రమాదాలతో కార్మికులు భయపడుతున్న పరిస్థితి ఉందని, కార్మికులకు రక్షణ కల్పించడంలో యాజమాన్యం విఫలం చెందిందని, ప్రమాదాలు జరిగిన ప్రతిసారి కిందిస్థాయి సిబ్బందిని సూపర్వైజర్లను ఇబ్బందులకు గురిచేస్తూ ,వారినే బాధ్యులను చేస్తూ, అధికారులు తప్పించుకుంటున్న పరిస్థితి ఉందని, నీ రక్షణ నీ బాధ్యత అంటూ కొత్త



నినాదంతో కార్మికులకు రక్షణ కల్పించవలసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించలేని అధికారులను సస్పెండ్ చేయాలని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తున్నదన్నాది, సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా అనుభవజ్ఞులైన సీనియర్ కార్మికులతో అన్ని కార్మిక సంఘాలతో పూర్తిస్థాయిలో సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అసరి మహేష్, పి సమ్మయ్య, దాసరి సురేష్, తాళ్ల శ్రీనివాస్, రాకేష్, సందీప్, నంది నారాయణ, తదితరులు ఉన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా లావు రత్తయ్య పుట్టినరోజు వేడుకలు.



పొన్నూరు జూలై 28 జనం రిపోర్టర్ :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాత్రమే తారతమ్య భేధాలు లేకుండా శుభాకాంక్షలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తామని తెలియజేశారు. విద్యార్థులతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదని, అందుకోసమే ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్టపడతానని పేర్కొన్నారు. సాధారణ ఆలోచనలతో కాకుండా క్రియేటివ్‌గా ఆలోచిస్తేనే విజయం సాధించగలరని విద్యార్థులకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలోనే విద్యార్థులు సరైన దిశగా ఎదగలగరనే సిద్ధాంతాన్ని తాను మొదటి నుంచి నమ్ముతున్నానని చెప్పారు. అదే సూత్రాన్ని తాము ప్రతి పాఠశాల, కళాశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. కాబట్టే తమ విద్యార్థులు ఎన్నో అద్భుతాలు చేయగలుగుతున్నారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విజ్ఞాన్ సిబ్బంది కురిపిస్తున్న అభిమానం వల్లనే తాను దినదినం మరింత ఉత్సాహంగా శ్రమించడానికి కావాల్సినంత శారీరక శక్తిని, మానసిక శక్తిని ఇస్తున్నాయన్నారు. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. విజ్ఞాన్ సంస్థలు ఇంత అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం ఏంటంటే ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరూ ఇష్టపూర్వకంగా, సంతోషంగా పనిచేయడం వల్లనే సాధ్యమైందన్నారు. జీవితంలో ఎవరైనాసరే ఉన్నత స్థాయికి చేరాలంటే వారు ఎదుర్కొనే కష్టాలు, చేసే త్యాగాలను బట్టే వాళ్లకు ఫలితం లభిస్తుందన్నారు. అనంతరం పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ బీ.రుద్రమదేవి, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, లారా ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహన్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వరద బాధితులకు దాదాపు 20 వేల రూపాయల నిత్యవసర సరుకులు పంపిణీ



వెలేరుపాడు జూలై 28 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు గుమ్మడవల్లి ప్రాజెక్టు లోనికి నీరు అధికంగా చేరడంతో ఆనకట్ట తెగిపోయి 12 గ్రామా పంచాయతీలు నీట మునిగాయి విషయం తెలుసుకున్న దాదాపు మూడువేల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో గడుపుతున్నారు విషయం తెలుసుకున్న అంబేద్కర్ యూత్ ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండే జీలుగుమిల్లి యూత్ సభ్యులు గ్రామస్తులు మరియు యూత్ సభ్యుల సహకారంతో వేలేరుపాడు మండలం ఊటగుంపు, ఒంటి బండ, అల్లూరి నగర్, గ్రామాల ముంపు బాధిత కుటుంబాలకు సుమారు 20వేల రూపాయల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ మాజీ ప్రెసిడెంట్ తలారి సతీష్, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, దారా మనోజ్, గడ్డం జనార్ధన్, మానకొండ మాధవ్ , వాసాబత్తుల గంగాధర్, బొంతు వెంకటేశ్వరరావు, గుమ్మళ్ళ జగదీష్, ఎర్రమల శ్రీహరి యూత్ సభ్యులు పాల్గొన్నారు అలాగే రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు అంబేద్కర్ యూత్ తరపున చేస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు




## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: ఎంఈఓ శ్రీనివాసరెడ్డి




పొన్నూరు జూలై 28 జనం రిపోర్టర్ : విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు దేశభక్తి, మంచి నడవడిక అవలంబిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. క్లాసుల వారీగా ఎన్నికైన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సభ్యులను ఆయన అభినందించారు. మంచి లక్షణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులందరికీ ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా సూచించారు. అనంతరం టిన్నింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏజీఎం. కె.వెంకటేశ్వరరావు, ఆర్ ఎస్ టి కె శ్రీను మేడం, పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి,అధ్యాపక బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గన్నవరం,కృష్ణవరం గ్రామ పంచాయితీలను పోలవరం ముంపులో చేర్చాలని జలదీక్ష.



ఎటపాక జూలై 28 జనం రిపోర్టర్ : ఎటపాక మండలం పరిధిలోని గన్నవరం, కృష్ణవరం, గ్రామ పంచాయితీలను పోలవరం ముంపులో చేర్చాలని జలదీక్షను ఎటపాక మండలం గన్నవరం లో మహిళలు, రైతులు జలదీక్ష చేపట్టారు. ఈ సంధర్బంగా కరి చిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా వరదలు వచ్చినప్పుడల్లా ఇండ్లు నీటమునిగి ఇల్లు ఖాళీచేసి పునరావాసానికి తరలి వెళ్ళే పరిస్థితి నెలకొందని,పంటలు నీట మునిగిపోతున్నాయని, మాకు పోలవరం ప్యాకేజి ఇస్తే మేము సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోతామన్నారు.రాష్ట్రం లోని 13 జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిర్వాసితుల త్యాగ పలితమన్నారు. ప్రతీ సంవత్సరం వరదలు రావడం వరదల్లో చిక్కుకోవడం. మేము ఈ బాధలు పడలేక పోతున్నాము,మేము ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుకుంటున్నాము,మా గ్రామాల్ని పోలవరం ముంపు జాబితాలో చేర్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, భూ ప్యాకేజి ఇచ్చి పునరావాసం కల్పించి సగర్వంగా పంపించాలని సీఎం నారా చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నీ వేడుకున్నారు. ఈ కార్యమంలో రెండు పంచాయతీల గ్రామస్తులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని లోని గోదావరి సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటికలో ఉచిత దహన సంస్కారాలు అమలు చేయాలి....

## స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్మశానం సందర్శించి నిరసన తెలిపారు....



రామగుండం జూలై 28 జనం రిపోర్టర్ : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని గోదావరి నది తీరాన హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించాలంటే భారీ ఖర్చుతో కుడుకుందని నిరుపేద, పేద, మధ్యతరగతి వారెవరైనా మృతి చెందితే అంత్య క్రియలు వారి బంధువులు నిర్వహించాలంటే నేడు వ్యాపారంలా మారి పోయిందని, రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛంద సంస్థ ఐక్య వేదిక నిర్వాహకులు స్మశానాన్ని సందర్శించి, వివిధ సౌకర్యాలు కార్పొరేషన్, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు అనంతరం మద్దెల దినేష్, 32వ. డివిజన్ కార్పొరేటర్ ఐత శివ, ప్రధాన కార్యదర్శి పల్లర్ల రమేష్, ఉపాధ్యక్షురాలు గొలివాడ చంద్రకళ లు మాట్లాడుతూ, గోదావరిఖని హిందూ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువైనాయని, దురదృష్టం కొద్దీ ఎవరైనా మృతి చెందితే బంధువులు అంతక్రియలు నిర్వహించాలంటే, 15000 నుంచి 40 వేల రూపాయలు వరకు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నగరపాలక సంస్థ దాదాపు 2020 సంవత్సరం నుండి 2024 ఏప్రిల్ వరకు ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించారని,నగరపాలక సంస్థలో ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉండే వారికి కాంట్రాక్టులు ఇచ్చి విచ్చలవిడిగా బిల్లులు తీసుకొని ఇప్పుడు కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయనే సాకు తో, వాటిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, రామగుండం నగరపాలక సంస్థ ఉచిత అంతక్రియలను నిలిపివేయడం దురదృష్ట కరమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు రామగుండం నగర పాలక సంస్థ ఉచిత దహన సంస్కారాలు నిర్వహించే ఆలోచనలో ఉన్నాదా లేదా...? అని ప్రశ్నించారు, వారి పై నగర పాలక సంస్థ స్మశానం నిర్వహణ పరంగా అభివృద్ధి చేసి సింగరేణికి నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని అన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు ఎవరైనా మృతి చెంది, హిందూ స్మశాన వాటికకు తీసుకోవస్తే వారి వారి సంప్రదాయాల ప్రకారం కట్టెల కోసం అని లేదా బొంద త్రవ్వడం కోసం అని, డప్పులు అని ప్రైవేటు వ్యక్తులు విచ్చలవిడిగా డబ్బులు తీసుకుంటున్నారని, దాంతో పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికపరమైనటువంటి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. స్మశానంలో పూర్తిగా సౌకర్యాలు కరువై, రాత్రి దహన సంస్కారాలు నిర్వహిస్తే కనీసం లైట్లు కూడా వెలగని పరిస్థితి దాపురించందని, రోడ్లు మొత్తం చెడిపోయినాయని చివరికి కాంపౌండ్ వాల్ కూడా లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇక స్మశానం లోపల కనీసం గ్రీనరీ లేదని, చెత్తా చెదారంతో నిండిపోయిందని స్మశానాన్ని కాపాడే వారే లేరని, స్మశానం అడవిని తలపించే విధంగా ఉందన్నారు. అదేవిధంగా విద్యుత్ దహన సంస్కారాల యంత్రం దాదాపు 30లక్షల రూపాయల నిధులతో వేచ్చిస్తే రోజురోజుకు ఆది తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతుందని ,దానిని పట్టించుకున్న నాధుడే లేడన్నారు. దానికోసం 60 లక్షల రూపాయల నిధులతో షెడ్డు నిర్మాణం చేసిన ఉపయోగం లేదన్నారు. కనీసం త్రాగడానికి మంచి నీరు కూడా లేదని, స్మశానం ఆవరణలో సింగరేణి యాజమాన్యం ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా గంగానగర్ పెట్రోల్ బంక్ నుండి స్మశానం వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, నూతన రోడ్డు వేయాలని, అదే విధంగా స్మశానంలో లోపల సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల బాధలను అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం స్పందించి ఉచిత దహన సంస్కారాలు అమలు పరచాలని ,స్మశానంలో కనీస సౌకర్యాలు అమలు చేయాలని స్థానిక రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ , నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ , సింగరేణి సిఏండి బలరాం ని, ఆర్జీ వన్ జి ఏం చింతల శ్రీనివాస్ లను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక సభ్యులు జక్కని శ్రీలత, కొమ్మ చందు యాదవ్, సుద్దాల అనురాజ్, రినికుంట్ల నరేంద్ర , నజీమ, శ్రీలత, నస్రీన్, కంది సుజాత మందల రమాదేవి, గాదం సరిత, బిల్లా శ్రీదేవి, బోగే లత పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ




ఎటపాక జూలై 28 జనం రిపోర్టర్ : ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో , సుబంధ ఫౌండేషన్ సహకారం తో వరద ప్రభావిత గ్రామం వీరయిగూడెం గ్రామస్థులకు నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ ఫౌండర్ శరత్ సుదర్శి మాట్లాడుతూ వరదల ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి చలించి పోయి తమ సంస్థ ద్వారా వరద బాధితులు కు సహాయం చేద్దామని ఆలోచన తో 100కుటుంబాలకు 6 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా పేదల కోసం, కష్టాల్లో ఉన్న ప్రజల కోసం తమ వంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సుబంధ ఫౌండేషన్(అమెరికా)ఫౌండర్ రవి తమ వంతు గా సహాయాన్ని అందించారని తెలిపారు. తమ ప్రేరణ ఫౌండేషన్ ద్వారా తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు విద్యావకాశం కల్పిస్తూ, మహిళలకు కుట్టు మిషన్ లు, పిల్లలకు ఉచిత ట్యూషన్ సెంటర్ ల ఏర్పాటు , గిరిజనులకు చలికాలం దుప్పట్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పిఎన్ ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ వి మాట్లాడుతూ ప్రజలు వరదల వలన పడుతున్న తమ వంతు సాయం అందించిన ప్రేరణ ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేశారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులకు మానవ దృక్పథంతో ఆదుకోవడానికి మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చి తమకు సరుకులు అందజేసిన ప్రేరణ సంస్థ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుబ్దిన్ రాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ, గిరిజన సంఘం నాయకులు ఇరప సత్యం, డివైఎఫ్ ఐ నాయకులు ఆకిశెట్టి రాము, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి హుస్సేన్, సీఐటీయూ నాయకులు తోట శ్రీను, పింగిలి రాంబాబు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 నుంచి డీఎస్సీ ఉచిత కోచింగ్ జిల్లా కలెక్టర్ తో ప్రారంభం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట,జూలై 28 జనం రిపోర్టర్ : స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం వద్ద జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించేందుకు అక్కడ మౌలిక వసతులు కల్పించడానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా డీఎస్సీ కోచింగ్ అప్లికేషన్లు 432 మంది అప్లికేషన్లు తీసుకోవడం జరిగిందని వీరందరికీ ఆదిత్య, గోదావరి, గైట్ వంటి వాటితో పోటీ పడేవిధంగా బెస్ట్ ఫెకలటి ఇవ్వడం జరుగుతుందని వీరందరికీ కోచింగ్ తో పాటు ఉచిత భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని నియోజవర్గంలోని ఈ కోచింగ్ తీసుకున్న నూటికి 70 మంది అయినా టీచర్ పోస్టులు సాధించాలని ఒక ఆకాంక్షతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఆగస్టు రెండో తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, ముసిరెడ్డి నాగేశ్వరరావు, రాయి సాయి, నేదురు గణేష్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, నండ్ల చిరంజీవి, హరి గోపాల్, మారుతి, పిటి ప్రసాద్, పుర్రె సూరన్న, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 28 జనం రిపోర్టర్ : జగ్గంపేట స్థానిక రావులమ్మ తల్లి గుడి వద్ద ఉన్న భాష్యం స్కూల్ నందు ఆదివారం తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాదాలపై పుష్పాలు వేయుట తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకొనుట మొదలైన కార్యక్రమాలతో ప్రారంభమై పూజా కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రుల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ ఛామ్స్ ప్రిన్సిపాల్ వాణి వారు జ్యోతి ప్రజ్వలన చేసి,పేరెంట్స్ డే వేడుకల్లో పాల్గొని,విద్యార్థుల చేత తల్లిదండ్రులకు పాదాభివందనం పాదపూజ చేయించి తల్లిదండ్రుల యొక్క ఆవశ్యకతను తెలియజెప్పారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల యొక్క ఆశలకు అనుగుణంగా నడుచు కోవాలని, తల్లిదండ్రులు పిల్లలకై ఎంతో శ్రమించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అహర్నిశలు పాటు పడుతున్నారని అటువంటి తల్లిదండ్రుల యొక్క ఆశయాల్ని పిల్లలుగా మీరంతా నెరవేర్చి వారి ఆనందానికి కారకులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలి ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి, జూలై 28 జనం రిపోర్టర్ : రాత్రనక పగలనక కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను రైతులు మార్కెట్‌కి తీసుకువస్తే మార్కెట్‌లో వారికి సరైన మద్దతు ధర లభించి,దళారుల చేతిలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకోని,మార్కెట్‌కి వచ్చిన రైతులకు ఎలాంటి అసౌకార్యాలు కలగకుండా వారికి అన్ని వసతులు కల్పిస్తూ రైతులను గౌరవించాలనీ నూతనంగా నియమకమైన మార్కెట్ పాలకవర్గానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మార్కెట్ కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీతో అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతీ రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడంతో పాటు,ఎటువంటి భేషజాలు లేకుండా అందరి సలహాలు,సూచనలు తీసుకుని మార్కెట్టును అభివృద్ధి విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్,వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, గాజంగి రాములు, మావురపు రాములు, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్, ఉదారం వేణు, కాసు వేణుగోపాల్ రాజు, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి, బండారి రాజేష్, నల్లాల అఖిల్, ఇరుకుల్ల సంతోష్, గడమల్ల గంగారాం,కనుమళ్ల రాజశేఖర్, జక్కుల జనార్దన్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాద బాధితులను ఆదుకుంటాం

-రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్.

-క్షతగాత్రులను పరామర్శించిన అనగాని సోదరులు శివప్రసాద్.

-ఆర్ పి ఎల్ 01 బాపట్ల జిల్లా వైద్యశాలలో క్షతగాత్రులను గురించి చర్చిస్తున్న అనగాని సోదరులు శివప్రసాద్

-ఆర్ పి ఎల్ 02 బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న రెవెన్యూ మంత్రి అనగాని సోదరులు శివప్రసాద్



రేపల్లె జూలై 28 జనం రిపోర్టర్ : ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతాపాన్ని తెలిపారు. జిల్లాలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా పడినా ఘటనలో నగరం మండలం గట్టువారిపాలెం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు, శివనాగులు, లక్ష్మిలు మృతి చెందటం దురదృష్టకరమన్నారు. దైవదర్శనానికి వెళుతూ మార్గమధ్యంలో ప్రమాదం సంభవించి



మరణించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. మృతుల కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు అనగాని శివప్రసాద్ హుటాహుటిన బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుని గాయపడిన వారికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్య సేవలు కోసం గుంటూరు, విజయవాడ ఆస్పత్రులకు తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.25,000 చప్పున ముగ్గురికి రూ .75,000 వేల రూపాయలు, గాయపడిన ఒక్కొక్కరికి రూ.5,000 చప్పున 11 మందికి రూ.55,000 ల రూపాయలు అందజేశారు.

# నేను ఎంత ఎత్తుకు ఎదిగినా నల్లమల్ల బిడ్డనే : సీఎం రేవంత్ రెడ్డి



కల్వకుర్తి ప్రాంతాన్ని ఎప్పటికీ మరిచిపోనని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కల్వకుర్తి కొత్త తండా చౌరస్తాలో జైపాల్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నేను ఎంత ఎత్తుకు ఎదిగినా నల్లమల్ల బిడ్డనేనని పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జైపాల్ రెడ్డి చాలా కృషి చేశారు. జైపాల్ రెడ్డికి పదవీతో గౌరవం రాలేదు. ఆయనతోనే ఆ పదవీకి గౌరవం వచ్చింది. జైపాల్ రెడ్డి తను నమ్మిన సిద్ధాంతాన్ని వదిలిపెట్టలేదు. ఓడినా, గెలిచినా పార్టీని మాత్రం వీడలేదు. చాలా మంది గర్వంగా జైపాల్ రెడ్డి గారి అనుచరులం, శిష్యులమని గర్వంగా చెప్పుకోవడం చూశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చింది. కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదని చాలా మంది తనను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. అందుకే ప్రజలు పట్టం కట్టలేదన్నారు. అదే జైపాల్ రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే.. కచ్చితంగా 2014లో అధికారంలోకి వచ్చేదని తెలిపారు.

# బోనాలకు సర్వం సిద్ధం

## -ఇబ్బందుల్లేకుండా భక్తులకు అన్ని సదుపాయాలు
## -వెల్లడించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి




సిటీబ్యూరో, : గ్రేటర్ పరిధిలో బోనాలకు సర్వం సిద్ధం చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. శనివారం జోనల్, డిప్యూటీ కమిషనర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. నగరంలోని ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. బోనాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. తాగునీరు, పాట్ హోల్స్, పారిశుధ్యం, అవసరమైన చోట టాయిలెట్స్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, స్ట్రీట్ వెండర్లు వ్యర్థాలను బయటపడేయకుండా చెత్త కుండీల్లో వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆలయాల చుట్టూ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడూ చెత్తను తీసేలా శానిటేషన్ కార్మికులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ హాల్స్ వివరాలను సర్కిళ్ల వారీగా పంపించాలని, కావాల్సిన మరమ్మతులు, ఎవరి ఆధీనంలో ఉన్నాయనే వివరాలపై నివేదిక ఇవ్వాలని కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు.

### నేడు మద్యం దుకాణాలు బంద్

బోనాల పండుగను పురస్కరించుకుని సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్‌లను మూసివేస్తున్నట్లు పోలీసు కమిషనర్‌లు అవినాశ్ మహంతి, సుధీర్‌బాబు వెల్లడించారు. ఆదివారం ఉదయం 6గంటల నుంచి సోమవారం ఉదయం 6గంటల వరకు మద్యం, కల్లు దుకాణాలు మూసి ఉంటాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సమయంలో విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

# కుటుంబానికి రూ.3వేలు అందించనున్న చంద్రబాబు ప్రభుత్వం



ఏపీలో దాదాపు మూడు వారాల నుంచి జోరుగా వానలు కురుస్తున్నాయి. రెండు రోజుల నుంచి మాత్రమే సూర్యుడు కనిపిస్తున్నాడంటే రాష్ట్రం మొత్తం ఏవిధంగా ముసురుకుందో అర్థం చేసుకోవచ్చు. గోదావరిలో వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కాటన్ బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండటా భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వదర నీరు చేరుతోంది. జూరాల నుంచి మూడు లక్షల క్యూసెక్కుల నీరు, సంకేశుల నుంచి 1.40 లక్షల క్యూసెక్కులనీరు వచ్చి చేరుతోంది. దీంతో ఈనెల 30వ తేదీన శ్రీశైలం గేట్లు తెరిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాధితులకు రూ. 3వేలు

వర్షాలను, వరదను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలక ప్రకటన చేశారు. వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, జిల్లా మంత్రులు వెంటనే వారిని పరామర్శించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ఒక్కింటికి రూ. 3వేల చొప్పున ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, పంట నష్టం వివరాలను అధికారులు వెంటనే నమోదు చేయాలన్నారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహం వల్లే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు.

జోరుగా కురుస్తున్న వానలు

ఏపీ, తెలంగాణలో జోరుగా వానలు కురుస్తూనే ఉన్నాయి. ఏపీలో మరో రెండురోజులపాటు వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఇప్పటికే ఒక అల్పపీడనం ఏర్పడగా, ఆగస్టు మొదటివారంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతోపాటు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, నంద్యాల, ప్రకాశం, పల్నాడు, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురవనున్నట్లు వాతావరణశాఖ అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఉన్న అల్పపీడనం ఒడిసా దగ్గర తీరం దాటే అవకాశం ఉంది. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నాలుగు బృందాలను ఏర్పాటు చేసింది.

# శ్రీశైలానికి భారీగా 4.40 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం



నాగర్ కర్నూల్ : ఎగువన భాగాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో జూరాల, సుంకేశుల నుంచి అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో ఈ రెండు ప్రాజెక్టుల నుంచి వస్తున్న భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. సుంకేశుల నుంచి 1.40 లక్షల క్యూసెక్కులు, జూరాల నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో శ్రీశైలానికి సుమారు 4.40 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు ఎడమ, కుడిగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి 60,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 872.60 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. మరో 13 అడుగుల నీటి మట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుందని అధికారులు తెలిపారు. నిర్దేశించిన స్థాయి వరకు నీటి మట్టం పెరిగితే ఒకటి, రెండురోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

# పనిచేయకుండానే వలంటీర్లకు జీతాలు

## -సచివాలయ ఉద్యోగులతోనే విజయవం తంగా పింఛన్ల పంపిణీ
## -వచ్చే నెలా వారితోనే ఆ పనులు!
## -మరో నెల జీతాలకూ బిల్లులు పెట్టిన అధికారులు
## -ప్రతి నెలా వలంటీర్లకు 50 కోట్ల దాకా చెల్లింపులు




జాబ్‌చార్టు లేదు.. సచివాలయాలకు వెళ్లాలనే నిబంధనాలేదు

అమరావతి సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోంది. ఈనెల ఒకటో తేదీన సచివాలయ ఉద్యోగులు సమర్థవంతంగా పింఛన్లు పంపిణీ చేయడంతో ఇక నుంచి వారితోనే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించవచ్చని, అందుకోసం అదనంగా సిబ్బంది అవసరం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, పనిచేయని వలంటీర్లకూ టీడీపీ కూటమి ప్రభుత్వం జీతాల బిల్లులు పెడుతుండటంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు వలంటీర్లు రాజీనామా చేయగా, చంద్రబాబు ప్రభుత్వం కొనసాగిస్తుందన్న ఆశతో మిగిలినవారు కొనసాగుతున్నారు. వారికి ప్రభుత్వం ఎలాంటి జాబ్‌చార్ట్‌నూ అప్పగించలేదు. సచివాలయాలకు హాజరు కావాలన్న నిబంధనలు కూడా వారికి పెట్టలేదు. అయినా.. వారికి జీతాలు చెల్లించేందుకు అధికారులు బిల్లులు పెట్టారు. ఇప్పటికే పని చేయకుండానే ఒక నెల జీతం తీసుకున్నారు. మరో నెలకు కూడా వారికి జీతం బిల్లు పెడుతుండటంతో పనిచేయకుండానే టీడీపీ కూటమి సర్కార్ వైసీపీ కార్యకర్తలకు జీతాలు ఇస్తోందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం గ్రామ, వార్డు సచివాలయాల్లో రెండున్నర లక్షల మంది వలంటీర్లు ఉండగా, ఎన్నికల సమయంలో వారిలో సగం మంది రాజీనామా చేసినట్లు చెప్తున్నారు. అంటే లక్ష మందికిపైగా పని లేకుండానే ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున నెలకు సుమారుగా రూ.50 కోట్ల దాకా వైసీపీ కార్యకర్తలకు జీతాలుగా చెల్లిస్తున్నారు.

### గత ఐదేళ్లలో పింఛన్ల పంపిణీ విధులకే రూ.7,600 కోట్లు..

పింఛన్‌దారులకు మొదటి రోజునే సచివాలయ ఉద్యోగులు పింఛన్ అందించి వారి మన్ననలు పొందారు. జగన్ ప్రభుత్వం దీని కోసం వలంటీర్లను నియమించుకుని గత ఐదేళ్లలో రూ.7,600 కోట్లు ఖర్చు చేసింది. పింఛన్ల పంపిణీ తప్ప వలంటీర్లు ప్రజల కోసం ప్రత్యేకంగా పనిచేసిన దాఖలాల్లేవు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన నగదు బదిలీ పథకాలన్నీ సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగాయి. మొబైల్‌లో యాప్‌లు పెట్టి ఫోన్ల ద్వారా డేటా సేకరించడం, పార్టీకి అనుకూలంగా పనిచేయడమే వలంటీర్ల విధులు. వలంటీర్లుగా సొంత పార్టీ కార్యకర్తలను నియమించుకుని వేల కోట్ల ప్రజాధనాన్ని వైసీపీ ప్రచారానికే వాడుకున్నారు. వలంటీర్లతో పాటు పలు ఎన్నికల ప్రచార కార్యక్రమాలు కూడా ప్రభుత్వ ఖర్చుతో చేయించుకున్నారు. తద్వారా ప్రజల సొమ్మును వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా దుర్వినియోగం చేసింది. వలంటీర్లను కొనసాగిస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. అయితే వారిని దేని కోసం వాడుకోవాలన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. వారు చేసే పింఛన్ పంపిణీని ఇప్పుడు సచివాలయ ఉద్యోగులే సమర్థవంతంగా చేపడుతున్నందున, ఈ కార్యక్రమం కోసం వలంటీర్లు అవసరం లేదంటున్నారు. అయితే, వలంటీర్లకు జీతాలు ఇస్తున్నందున వారినీ ఏదో పనికి ఉపయోగించుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

సాధ్యమని నిరూపించేందుకే..

టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే రీతిలో అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే ఐదు హామీలపై మొదటి సంతకాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి అమలుకు శ్రీకారం చుట్టారు. అందులో ప్రధానమైన సామాజిక పింఛన్లు ఎన్టీఆర్ భరోసా హామీని అమలు చేశారు. సచివాలయ ఉద్యోగులతోనే పింఛన్లను ఇంటింటికీ పంపిణీ చేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్ల వల్లనే పింఛన్ పంపిణీ సజావుగా జరిగిందని, వారు లేకుండా పింఛన్లు ఇంటింటికెళ్లి ఇవ్వలేమని ఎన్నికల వేళ వైసీపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున ప్రచారం చేశారు. అధికారులు సైతం సచివాలయ ఉద్యోగులకు ఈ బాధ్యత అప్పచెప్పకుండా అకౌంట్లలో పింఛన్ వేసి పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టారు. 1.26 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఓ వైపు పింఛన్ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అప్పట్లో అధికారులు అంగీకరించలేదు. దీంతో సచివాలయ ఉద్యోగులతోనే పకడ్బందీగా పింఛన్ల పంపిణీ చేపట్టవచ్చని నిరూపించేందుకు కూటమి సర్కార్ చర్యలు ప్రారంభించి విజయవంతం చేసింది.

# కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేశారు. దివంగత నేత జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డి సేవలు కొనియాడారు. తాజా రాజకీయ పరిణామాలు, సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీల ప్రస్తావన కూడా తెచ్చారు. ఇదే వేదికగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

కేసీఆర్ కుటుంబానికే కష్టం..

కేసీఆర్ అసెంబ్లీకి రారని కేటీఆర్ అంటారని.. కానీ మరుసటి రోజు పొద్దున్నే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారన్న విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. వారిద్దరి మధ్య సయోధ్య లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జనం కష్టాల పాలయ్యారని మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు అంటున్నారు.. కానీ నిజానికి కేసీఆర్ కుటుంబమే కష్టాల పాలయిందని చెప్పుకొచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రుణ మాఫీ చేస్తామని చెప్పానని అలాగే రుణ మాఫీ చేశామని తెలిపారు. జూలై 31 లోపు లక్షన్నర రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఆగస్టు 12లోపు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తామంతా కలిసి తిరిగి కార్యకర్తలను, నాయకులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం ..

మరోవైపు.. దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేతజైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళులు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు.

కల్వకుర్తిని అభివృద్ధి చేస్తా..

జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశారు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పానని వివరించారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆమనగల్లులో డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నేను నల్లమల బిడ్డనే..

"నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే.. నా ఎదుగుదలకు దోహదం చేసిన కల్వకుర్తి, నల్లమలను ఎప్పటికీ మరచిపోలేను. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి.. వారి జీవితం.. సిద్ధాంతాలు చాలా ఆదర్శవంతం. జైపాల్ రెడ్డి అప్పటి స్పీకర్ మీరా కుమార్‌కు చెప్పి మూడ్ ఆఫ్ ది హౌస్‌తో తెలంగాణ ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్రానికి ఎవరు సీఎం అవుతారో చెప్పనందున 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. అప్పట్లో సీఎంగా జైపాల్ రెడ్డి పేరును ప్రకటించి ఉంటే తప్పక గెలిచేది. కానీ ఇప్పుడు కల్వకుర్తి మనిషిని సీఎంగా నేను వచ్చాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి భరోసాగా నిలిచిన మిత్రబృందం




చొప్పదండి, జూలై 28 జనం రిపోర్టర్ : తమతో చదువుకున్న ప్రాణ స్నేహితుడు బ్రతుకు దెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి అనారోగ్యం తో అక్కడే మరణించడం తోటి మిత్రులుగా మా మిత్ర బృందం జీర్ణించుకోలేకపోతున్నామని పచ్చునూరి తిరుపతి అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని భూపాలపట్నం గ్రామంలో నివసిస్తున్న పులి అంజయ్య అనారోగ్యం తో సౌదీ లో చనిపోగా ఇటీవలే మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చి దహన సంస్కారాలు చేయడం జరిగింది. అతనితొ పాటుగా కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులైన చిన్న నాటి స్నేహితులు 53580 /- రూపాయిలు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మిత్ర బృందం:ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్,పచ్చునూరి తిరుపతి,మునిగాల రవీందర్,తాటిపెల్లి శివ,మాచర్ల ఆశీర్వాదం,సామల తిరుపతి,దేవసాని మార్కండేయ, శాఖల్ల నరేంద్ర చారి,నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కుటుంబానికి మూడువేల రూపాయలు అందజేత



కుక్కునూరు జూలై 28 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కుకునూరు మండలం వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుటుంబం కి 3000 రూపాయలు అందజేయడం జరిగింది మండలంలో గోమ్ముగూడెం, ప్రతి సంవత్సరం వరదల వల్ల ముంపునకు గురవుతుంది, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చెప్పిన విధంగా వరద బాధితులు ఆ గ్రామాన్ని ఖాళీ చేసి రావికుంట లోని పునరావాస కేంద్రానికి వచ్చిన కుటుంబానికి 3000 చొప్పున కుటమి నాయకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు యుగంధర్, టిడిపి మండల ఉపాధ్యక్షులు, వెంకటరమణ, కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# రామడుగులో ఘనంగా పోచమ్మ బోనాలు



రామడుగు,జూలై 28 జనం రిపోర్టర్ : రామడుగు మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలు కలిసి ఆదివారం శ్రీ పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని సారెగమ్మ అమ్మవారికి బోనాలను అర్పించిన అనంతరం అన్ని కుల సంఘాలతో గ్రామస్తులంతా కలిసి పోచమ్మ తల్లికి ఇంటింటా బోనం తీసి జాతర నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాలను చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా సుఖసంతోషాలతో సిరిసంపదలతో వెలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన చైర్ పర్సన్ మంజుల రమేష్..!!



వికారాబాద్. జూలై 28 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని మున్సిపల్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు, చైర్ పర్సన్ సొంత వార్డులో జరిగిన బోనాలు ఉత్సవాలలో లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్పాల్గొని బోనం ఎత్తుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుర్జు మైసమ్మ అమ్మవారికి చైర్ పర్సన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ సంగీత, టీచర్ మహిపాల్, నాయకులు లక్ష్మణ్, సాయి, వినయ్, రాజు, వెంకటమ్మ, మంగ, భక్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏలేశ్వరం





ఏలేశ్వరం, జూలై 28 జనం రిపోర్టర్ : బ్యాచ్2003టు2005 సుమారు 20 సంవత్సరాలు గడిచిన తదుపరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏలేశ్వరంలో 2003టు 2005 విద్యా సంవత్సరంలో ది ఇంటర్మీడియట్ ఆర్ట్స్ గ్రూపులో చదివి ప్రస్తుతం అనేక రంగాలలో ఉన్నత స్థితిలో వారి వారి స్నేహితులను కలుసుకోవాలని ఉద్దేశంలో ది 28.7.2024. (ఆదివారం) వారు చదివిన కళాశాల ప్రాంగణంలో కలుసుకున్న అపూర్వక సుమారు 70.మంది విద్యార్థులు వారి స్మృతులను జ్ఞాప్తికి తెచ్చుకుంటూ ఆటపాటలతో ఒకటై గడపారు వారికి విద్యార్థులు నేర్పించిన గాంధీ.శివాజీ. మాధవ. దుస్సాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమం దిగ్విజయంగాజరిగింది. పిట్ట విజయ్.తోటకూర నాగేంద్ర.చరణ్. తులసి వాణి.ప్రశాంతి.చందన.ప్రవీణ్.తదితరులు.పాల్గొన్నారు. విద్యార్థులందరూ.ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆహ్లాదకరంగా సాగింది

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి.. 12 మంది మృతి



గాజాపై ఇజ్రాయెల్ మారణహోమం సాగిస్తోంది. ఇప్పటికే గాజాను సర్వనాశనం చేసిన ఇజ్రాయెల్ సైన్యం.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు. శనివారం గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. గాజాలోని డెయిర్ అల్-బలాహ్‌లో నిరాశ్రయులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తున్న పాఠశాలపై వైమానిక దాడి చేసింది. దీంతో చిన్నారులు, మహిళలు సహా 12 మంది దుర్మరణం చెందారు. అనేకమంది పాలస్తీనా ప్రజలు గాయపడినట్లుగా అధికారులు వెల్లడించారు. తాజాగా వైమానిక దాడిలో డజన్ల కొద్దీ ప్రాణనష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చాలా మంది తీవ్రంగా గాయపడినట్లుగా స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. సహాయ బృందాలు రంగంలోకి దిగి శిథిలాల నుంచి బాధితులను తీసి అల్-అక్సా ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగొచ్చని పేర్కొన్నారు. అక్టోబర్ 7న హమాస్.. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి పాల్పడింది. అంతే ఆ రోజు నుంచి ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. ఇప్పటికే వందలాది మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయాలు పాలయ్యారు. ఇక లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇంకోవైపు యుద్ధంపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ప్రధాని నెతాన్యహు ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ అయ్యాక.. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌ను కూడా కలిశారు.

## అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి దగ్గరుండి నామినేషన్ వేయిస్తానని అన్నారు. అంతేకాకుండా అక్బరుద్దీన్ ఒవైసీని ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు. పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాతబస్తీ మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీని గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అది ఓల్డ్ సిటీ కాదని ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తాము వచ్చాక పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విషయమై రీడిజైన్ చేశామన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించానన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ కొత్త రికార్డు ప్రైవేటీకరణకు సవాల్ విసురుతూ..!




విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఓవైపు ఈ చారిత్రక ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తున్న వేళ.. ఆ అవసరం లేదని గుర్తుచేస్తూ తమ సామర్థ్యాన్ని చాటిచెప్పింది. స్టీల్ ప్లాంట్ స్థాపన నుంచి ఇప్పటివరకూ ఉక్కు ఉత్పత్తిలో రికార్డు సృష్టించింది. తాజాగా కేంద్రమంత్రి కుమారస్వామి సందర్శన తర్వాత ఈ రికార్డు నమోదు కావడం విశేషం. 1990లో పూర్తిస్థాయిలో ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత ఇప్పటివరకూ 100 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ అరుదైన రికార్డు అందుకుంది. ఇప్పటికే ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ ప్రైవేటీకరణ జాబితాలో చేరిన ఈ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్లాంట్ ఈ రికార్డు అందుకోవడం విశేషం. కేంద్రం ఇప్పటికే ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్న నేపథ్యంలో 100 మిలియన్ టన్నుల రికార్డుతో ఆలోచనలో పడాల్సిన పరిస్థితి. తాజాగా స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి ప్రధాని మోడీ ఈ ప్లాంట్ కు 300 మిలియన్ టన్నుల ఉత్పత్తి టార్గెట్ పెట్టారని తెలిపారు. ఈ ఏడాది 7.2 మిలియన్ టన్నుల టార్గెట్ తో పనిచేస్తున్న ఈ ప్లాంట్ లో రెండు ఫర్నేస్ లు మాత్రమే పనిచేస్తున్నాయి. ముడిచమురు కొరతతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్లాంట్ 100 మిలియన్ టన్నుల రికార్డుతో తమ సత్తా ఇంకా తగ్గలేదని నిరూపించినట్లయింది. కేంద్రం సహకారం అందిస్తే తిరిగి పుంజుకునే అవకాశాలు ఉన్నట్లు దీంతో నిరూపణ అయింది.

## టీటీడీ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కబోతోందో తేల్చేసిన సాయిరెడ్డి



తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు కార్యనిర్వహణాధికారిగా అపాయింట్ అయిన ఐఆర్ఎస్ అధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి.. కొద్దిసేపటి కిందటే బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు ఆయన స్వామివారికి తలనీలాలను సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న రంగనాయకులవారి మండపంలో టీటీడీ అర్చకులకు ఆయనకు వేదాశీర్వచనాలు పలికారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శేషవస్త్రాన్ని బహూకరించారు. శ్రీవారి ఫొటో, అగరబత్తులు, గో ఉత్పత్తులను అయనకు అందజేశారు. తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. టీటీడీ అదనపు ఈవోగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజు వేలాదిగా విచ్చేస్తున్న భక్తులకు మరింత సౌకర్యవంతం, స్నేహపూరకం, పారదర్శకంగా సేవలను అందిస్తామని వెంకయ్య చౌదరి హామీ ఇచ్చారు. టీటీడీలోని అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.

# జగన్, ఢిల్లీలో ధర్నా దేనికోసం..!



ఒక దేశమైనా, ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, ప్రోత్సహించే ప్రభుత్వ విధానాలతో పాటు ప్రధానమైనది శాంతిభద్రతల పరిరక్షణ. తమ పరిశ్రమలు, వ్యాపారాలు నిరాటంకంగా సాగుతాయని, తమ పెట్టుబడులకు రక్షణ ఉంటుందనే నమ్మకం ఉన్నచోటే పెట్టుబడిదారులు పెట్టుబడులు పెడతారు. ప్రభుత్వ విధానాలు సక్రమంగా లేకపోయినా, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని అనుమానం వచ్చినా వారు నిస్సంకోచంగా మరో ప్రాంతానికి తరలిపోతారు. డెబ్బయ్యవ దశకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాజధాని హైదరాబాద్‌లో తరచుగా మతకల్లోలాలు జరగడం వలన అభివృద్ధికి ఆటంకం కలిగింది. కానీ 1983లో ఎన్టీఆర్ సారథ్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం మతకల్లోలాలను, ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసి శాంతిభద్రతలను కాపాడటం వలన హైదరాబాద్ నగరానికి రాష్ట్రం నలుమూలల నుండి వలసలు మొదలైనాయి. తదుపరి చంద్రబాబు నాయుడు శాంతిభద్రతల పరిరక్షణకు ఇచ్చిన ప్రాధాన్యత, ఐటి రంగ అభివృద్ధికి చేసిన కృషిని తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించడం వలన ఈరోజు హైదరాబాద్ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను ఆకర్షించి తెలంగాణా రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి చోదకశక్తిగా రూపుదిద్దుకుంది.

### వైసీపీ హయాంలో..

యాభై రోజుల టీడీపీ పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని 36 రాజకీయ హత్యలు, 35 రాజకీయ ప్రేరేపిత ఆత్మహత్యలు, 300 మందిపై హత్యాయత్నాలు, 1050 పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసంతో ఏపీ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిందని నిరాధారంగా జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేశారు. దీనిపై రాష్ట్ర పోలీసు శాఖ స్పందిస్తూ జూన్ 4 నుండి రాష్ట్రంలో రాజకీయ కారణాలతో జరిగిన హత్యలలో మృతిచెందిన నలుగురిలో ముగ్గురు టీడీపీ, ఒకరు వైసీపీకి చెందిన వారని స్పష్టం చేసింది. నిజానికి సిటిజెన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రిపోర్ట్ ప్రకారం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి సంఘటనల్లో ఆంధ్రప్రదేశ్ 2,375 ఘటనలతో (2021) దేశంలో 7వ స్థానంలో ఉంది. జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలపై 33.7 శాతం క్రైం రేటు నమోదైతే.. గత ప్రభుత్వంలో 37.5 శాతం ఉందని తేల్చింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం, రాజకీయ హత్యల విషయంలో 2022లో 16 హత్యలు, 244 రాజకీయ ప్రేరేపిత దాడులతో ఆంధ్రప్రదేశ్ దేశంలో బిహార్, జార?ండ్ రాష్ట్రాల తరువాత 3వ స్థానంలో నిలిచింది. 2020-2022 వరకు మహిళలపై 60,344 దాడులు, 621 మానభంగం హత్య కేసులు, 300 పైగా హత్యా ఘటనలు జరిగాయి. సుమారు పది వేల మంది మహిళల ఆచూకీ లభ్యం కాలేదని కూడా నివేదిక తెలిపింది. ఇవి కాకుండా ఎంపీ రఘురామకృష్ణం రాజుపై జరిగిన 'కస్టోడియల్ టార్చర్' డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతం, విజయనగరం జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుడు కృష్ణ దారుణ హత్యతో పాటు సుమారు 2868 టీడీపీ నాయకులపై జరిగిన దాడులు, హత్యలకు జగన్ బాధ్యుడని టీడీపీ తీవ్రంగా తప్పు పడుతోంది. కేవలం ఆంధ్రప్రదేశ్ పరపతిని దెబ్బతీయాలని చేస్తున్న ప్రయత్నం తప్ప జగన్ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా దిగజారడంతో పాటు రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వాతంత్ర్యం ప్రశ్నార్థకం అయినప్పుడు రాష్ట్రపతి పాలన విధించారా? అని టీడీపి నాయకులు ప్రశ్నిస్తున్నారు.

### ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం..

ఏదేమైనా రాష్ట్రంలో కక్షలు, కార్పణ్యాలు లేని ప్రశాంతమైన వాతావరణం ఏర్పడటానికి అన్ని రాజకీయ పక్షాలు కృషి చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకపక్షంతో పాటు నిర్మాణాత్మకంగా, సునిశితంగా వ్యవహరించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రతిపక్షం మీద కూడా ఉంటుంది. కానీ ప్రస్తుత రాజకీయ పార్టీలు ఈ మౌలిక ప్రజాస్వామ్య సూత్రాన్ని విస్మరిస్తున్నారు. విభజన సమస్యలు, దిగజారిన ఆర్థిక వ్యవస్థ వలన ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి ఇటీవల కొలువుదీరిన చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. ఏపీ అంటే అమరావతి, పోలవరం అనే దృష్టితో కార్యాచరణ చేపట్టడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో తనకున్న పలుకుబడితో కేంద్ర బడ్జెట్లో అమరావతి కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 కోట్లు, పోలవరం నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన మొత్తం నిధులు ఇస్తామన్న హామీ, వెనుకబడిన 8 ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి సాధించడం హర్షణీయం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా పారిశ్రామిక వేత్తలతో స్వయంగా ముఖ్యమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటువంటి తరుణంలో మరింతగా రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేయవలసిన ప్రతిపక్ష నాయకులు వై.ఎస్ జగన్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు కాబట్టి రాష్ట్రపతి పాలన విధించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా చేయడం విచారకరం, బాధ్యతారాహిత్యం. గత ఐదేళ్లల్లో ప్రతిపక్షాలు 'రాజ్య హింస'ను అనుభవించారనేది కాదనలేని సత్యం. అయితే రాష్ట్రంలో కక్ష సాధింపులకు తావు ఉండకూడదని, అదే సమయంలో తప్పు చేసిన వాళ్లను న్యాయబద్ధంగా శిక్షిస్తామని. టీడీపీ కూటమి నాయకులు కూడా సంయమనం పాటించాలని శాసనసభలో చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన ఆహ్వానించదగింది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం, పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యాలుగా సాగుతున్న ముఖ్యమంత్రి విధానాలు అప్రతిహతంగా సాగాలంటే అందరి సహకారం అవసరం.

# పన్ను స్లాబ్‌ల మార్పు ఒక మాయ!




భారత ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారుల, రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలగకుండా అన్ని ప్రయోగాలు చేస్తోంది. అదే సమయంలో మధ్య తరగతి ప్రజలైన ఉద్యోగుల్ని నడ్డి విరిచేందుకు ఏమాత్రం వెనకాడటం లేదు. వాస్తవానికి ఉద్యోగులు చేసిన పనికి చెల్లించే వేత నంపై పన్నులు ఎందుకు? ఆదాయం అంటే ఏంటి? ఈ వర్గాల నుండి ఎంత వసూలు చేస్తు న్నారు? ఈ లెక్కల్లో పారదర్శకత లోపించింది. జీతంలో మిగులునే ఆదాయం అనాలి. జీతంలో కుటుంబ జీవన అవసరాలు పోగా మిగిలినదే కదా ఆదాయం అంటే! జీతంలో కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు పన్ను చెల్లిస్తుండగా మరో పన్ను ఏంటి? అయినా గ్రాస్ ఆదాయం ఎలా అవుతుంది. ఉద్యోగులకు మాత్రమే ఆదాయం వస్తుందా? కోట్లు ఆర్జించే మిగిలిన సంపన్న వర్గాలకు ఈ సిద్ధాంతం, ఈ సూత్రీకరణ వర్తించదా?

### పన్ను స్లాబులు..

కేంద్ర ఆర్థిక మంత్రి మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగ వర్గాలకు ఎలాంటి ప్రయోజ నం లేదు. కేవలం కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ 50 నుంచి 75 వేలకు మాత్రం పెంచారు. అంతకు వినా చేకూరిన ప్రయోజనం శూన్యం! ఆ పెంపు ఒక ఏడాదిలో డి.ఏ ద్వారా అందే మొత్తాన్ని మింగేస్తుంది.

రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు 5 శాతం,రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 10 శాతం,రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 15%,రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు 20%,రూ.15 లక్షలకు మించి ఆదాయంపై 30% పన్ను

### అంతా జేబుకు కన్నం వేసే ప్రక్రియే..!

కొన్ని ప్రాంతాల్లో మామిడి పండ్లు అమ్మేవాళ్ళు "ఆజ్ కా ఆమ్ మిట్టా, కల్ కా ఆమ్ కట్టా" అని అరుస్తుంటారు. దీనర్థం "నిన్నటి మామిడి పండ్లు చేదు, ఈరోజు పండ్లు తీపి" అని. తమ వద్ద ఉన్న పండ్లు రేపటి రోజుకు మిగలకుండా ఈరోజు సరుకును ఈరోజే అమ్ముకునే వ్యాపారి పరమార్థమది. వ్యాపారి ఒకరే! ధర ఒకటే... అవే సందుల్లో, అవే వీధుల్లో అమ్మే కాయలూ అవే, కాయల లెక్కన అమ్మినా, బరువు లెక్కన తూకం వేసి విక్రయించినా తాను పొందాలనుకునే లాభాన్ని వ్యాపారి ఒడిసి పట్టుకుంటాడు. కాకపోతే రోజు మారుతుంది. పాలకులు వారే, పాలితులూ ఒకరే... మారింది స్కీమ్ మాత్రమే. ఆదాయ పన్ను లెక్కించే ఆర్థిక శాఖలోని గణికులు కూడా అంతే! శ్లాబులు కుదించినా, కొత్త చిట్కాలతో మదించినా జేబుకు కన్నం వేసి ప్రక్రియ ఒక్కటే! ఆయా ప్రభుత్వాలు చెప్పినట్లు వినాల్సిందే. ఇంచుమించు 8 దశాబ్దాల స్వాతంత్ర కాలంలో ఉద్యోగ వర్గాలను సంతోషపెట్టిన దాఖలాలు లేవు. ఎటుతిరిగీ ఏడాదికి ఒక నెల రోజులు లేదా అంతకు పెచ్చు ఉద్యోగి జీతం నుంచి పన్ను రూపంలో గుంజుకునే పన్ను విధానాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ప్రత్యే కించి గడిచిన పదేళ్ల కాలంలో ఈ దోపిడీ కొత్త మొగ్గలు తొడిగింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల జీతంలో 50 శాతం పన్నులు కట్టడానికే సరిపోతోంది. కనీసం బ్యాంకుల్లో వ్యక్తిగత రుణం తీసుకున్నా జీఎస్టీ చెల్లించాల్సి రావడంలో ఎంత దోపిడీ దాగివుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

### విదేశీ రుణాల కోసం వేలం వెర్రిగా..

ఉద్యోగులకు ఏడాదికి వచ్చే ఒక ఇంక్రిమెంటూ, ఆర్నెల్లకోసారి ధరల పెరుగుదలకు అనుగుణంగా అందించే కరువు భత్యం వస్తుంది. అయితే అంతేమేర ఆదాయపన్ను చెల్లింపులోకి చేరు తోంది. ఆదాయపు పన్ను చెల్లింపులు దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలనే లక్ష్యం నామమాత్రమే. సుస్థిర అభివృద్ధి జరగాలంటే పెద్దఎత్తున పెట్టుబడులు కావాలి. ఆ పెట్టుబడులను పన్ను చెల్లింపుదారుల నుండి సునాయాసంగా సేవింగ్స్ రూపంలో పోగు చేసుకునే అవకాశం ఉంటుంది. అలా సేకరించే మొత్తాలకు పరిమితిని రద్దు చేస్తే స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు పునాదులు ఏర్పడతాయి. కానీ ఆ దిశగా ఆలోచించడం మానేసి విదేశీ రుణాలకోసం వేలం వెర్రిగా ఎగబడటం ప్రభుత్వాలకు నిత్యకృత్యమైంది. అది కూడా అధిక వడ్డీలకు. అది కూడా దేశంలోని ఆస్తుల పూచీకత్తు మీద.

### ఉద్యోగులకు మిగిలేది బిక్కమొహమే!

ప్రజారుణం, బాహ్య రుణం, అంతర్గత రుణం మొత్తం కలిపి 151 లక్షల కోట్లు అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రుణాలపై చెల్లించే వడ్డీ జీడీపీలో 30% కంటే ఎక్కువగా వుంది. వడ్డీ చెల్లింపు రూ. 10.80 లక్షల కోట్లు లేదా ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ వ్యయంలో 24%గా అంచనా వేశారు. దేశ బడ్జెట్ ప్రశ్నించే స్థాయికి చేరింది. గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నామని సగర్వంగా చెబుతున్నా ప్రభుత్వం సదరు అభివృద్ధిని అందుకుంటున్న వారి సంఖ్యను కూడా బేరీజు వేయాలి. తక్కువ వడ్డీకి లభించే సామాజిక సేవింగ్స్‌ను పెంచుకోవడం ప్రభు త్వాల బాధ్యత. ప్రభుత్వ పథకాల ద్వారా ఉద్యో గుల కుటుంబాలకు ఇసుమంత వర్తింపు అవకా శం లేదు. 30 నుంచి 40 నలభై సంవత్సరాల సేవల అనంతరం కూడా ప్రభుత్వాల దోపిడీ విధానాల వల్ల వారు కనీస ఆర్థిక స్థిరత్వం లేక బిక్కమొహంతో ఇంటి ముఖం పడుతున్నారు.

### సున్నకు సున్న హళ్లికి హళ్లి!

ఎన్ని స్కీములు మార్చినా, ఎన్ని స్లాబులు వచ్చినా, ఎన్ని వ్యవస్థల రూపకల్పన జరిగినా ఉద్యోగ వర్గాలకు ఒనగూరే ప్రయోజనం శూన్యం. ఎన్ని ప్రతిపాదనలు వచ్చినా, ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా, ఉద్యమాలకు వెళ్లే ఉద్యోగులకు మిగిలే ది, అలసట, కంఠశోష! ఇదిలా వుండగా ఉద్యోగులకేదో కోట్ల ఆదాయం వచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగినట్లు ప్రభుత్వ అనుకూల మీడియా గోబెల్స్ ప్రచారం చేయడం దురదృష్టకరం. ఉద్యోగి 12 నెలల కాలంలో అందుకున్న జీతంలో ప్రతి నెలలోనూ 7 రోజుల జీతాన్ని నిఖార్సుగా ప్రభుత్వానికి వెనక్కి కట్టాల్సిందే! అది కూడా ఏ నెలకానెల ముందస్తుగా!

# త్రివర్ణ పతాకపు స్ఫూర్తి చాటాలి!




డెబ్బై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెంది అగ్రదేశాలకు దీటుగా మనం ఎదిగాం. త్వరలోనే గగన్‌యాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం. క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం. కానీ మనమంతా ఆందోళన చెందుతున్నది, 145 కోట్ల జనాభా కలిగిన దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించే.. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు సాధించిన మనదేశం, ఈసారి డబుల్ డిజిట్ పతకాలపై ఆశలు పెట్టుకున్నాం. ఈసారి కేంద్ర ప్రభుత్వం కూడా ఒలింపిక్స్ కోసం 'టార్గెట్ ఒలింపిక్ పోడియం' పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం, ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్లకు శిక్షణ ఇప్పించి విశ్వ సమరానికి సిద్ధం చేశారు.

### బ్రిటిష్ పాలన కాలంలోనే..

ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే.. అరకొర వసతులతో, ఆకలి బాధలతో బ్రిటిష్ పాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీలో స్వర్ణయుగం చూశాం. ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది. తర్వాత రాను రాను హాకీలో మనస్థాయి తగ్గింది. చివరిసారి మళ్లీ టోక్యో ఒలింపిక్స్‌లో హాకీలో కాంస్య పతకం సాధించాం. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా స్వర్ణ పతకపు మెరుపులతో స్ఫూర్తిగా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు. అలాగే మన తెలుగు అమ్మాయి పీ.వీ.సింధు బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్‌లో అడుగుపెట్టనుంది.

### సరైన ప్రోత్సాహం లేకపోవడంతో..

కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి, సరైన వసతులు లేకున్నా.. ఆకలి, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న చిన్న చిన్న దేశాల ఆటగాళ్లు స్వర్ణాలు గెలుస్తున్నారు. జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్ట్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది. మన విద్యావ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు, వసతులు లేక, సరైన ప్రోత్సాహం కాగితాలకే పరిమితం అయ్యింది. యువతరం కూడా 'ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!' అనే ధోరణిలో బతుకాటలో, ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నాయి. ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు, విద్యా సంస్థల దృక్పథాలు, ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే. మనమంతా మార్చుకోవాల్సిందే. ప్రతిభా నైపుణ్యాలు కలిగిన ఆటగాళ్లకు అవార్డులతో పాటు, ఆర్థిక సాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే మళ్లీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం.

### ప్రపంచానికి దిక్సూచి కావాలి!

ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు ఉన్నా ఇప్పుడు మనదేశం నుంచి పారిస్‌కు వెళ్తున్న క్రీడాకారులకు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం. ఈ ఒలింపిక్స్‌లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. నిఖత్ జరీన్, ఆకుల శ్రీజ, ఇషా సింగ్, పీ.వీ సింధు, సాత్విక్, దండి జ్యోతిక శ్రీ, బొమ్మ దేవర ధీరజ్‌లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం. రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి. ఆల్ ది బెస్ట్ ఇండియా.

### జగన్ ధర్నాపై చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు

## అప్పులపై ఎవర్ని నమ్మాలని ప్రశ్న..!




ఏపీలో వైసీపీ నేతల్ని టార్గెట్ చేస్తున్నారంటూ ఢిల్లీలో జగన్ చేసిన ధర్నా విఫలమైందని కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. జగన్ మోడీకి బిడ్డలాంటోడని, మోడీ పర్మిషన్ ఇచ్చి, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జగన్ చేత ధర్నా చేయించారని ఆయన ఆరోపించారు. జగన్ ఎందుకు ధర్నా చేశారు? ఓడిపోయినందుకు ధర్నా చేశారా? సానుభూతి కొరకు ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీ ధర్నా వల్ల జగన్ అబాసు పాలయ్యారన్నారు. జగన్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబును కొట్టాడని నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో జగన్ వ్యాఖ్యానించడం అబద్ధమని చింతా మోహన్ తెలిపారు. పెద్దిరెడ్డి, చంద్రబాబు ఇరువురూ చదువుకునే రోజుల్లో చెరొక గ్రూపుకు నాయకత్వం వహించేవారన్నారు.ఒక్క ఛాన్స్ ఇవ్వమని జగన్ అడిగారని, ప్రజలు ఇచ్చారు అంతే అన్నారు. జగన్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్ మైనారిటీ, కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం అయిపోయాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో నిర్వీర్యం అయిపోయిన కార్పొరేషన్లను టీడీపీ ప్రభుత్వం ఏం చేయబోతోందని చింతా మోహన్ ప్రశ్నించారు.నిధులు ఇస్తారా? ఇవ్వరా టిడిపి ప్రభుత్వ వైఖరి ఏమిటని నిలదీశారు. నిన్న తాను సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిశానని, ఎస్సీ కార్పొరేషన్ పరిస్థితి ఏమిటని అడిగితే ఆ అధికారి నోరే కదపలేదన్నారు. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ కార్పొరేషన్లకు దండిగా నిధులు ఇచ్చి, యువతను ఆదుకుంటున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఇందుకు కారకులెవరో జగన్, చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. మోడీ, చంద్రబాబు చెవిలో పువ్వులు పెట్టారని, అమరావతి, పోలవరం నిర్మాణం కు కేంద్ర బడ్జెట్లో ఒక్క పైసా గ్రాంట్ గా నిధులు ఇవ్వలేదన్నారు. అమరావతి కి 15 వేల కోట్లు అప్పు ఇప్పిస్తామని చెప్పడం బిజెపి ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయం గురించి పక్క రాష్ట్రాల్లో నవ్వుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల గురించి 7 లక్షల కోట్లు అని ఒకరు, కాదు 13 లక్ష కోట్లు అని మరొకరు చెబుతున్నారని, ఎవరి మాటలు నమ్మాలో జనానికి అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర అప్పులుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలంటే నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

## నేతన్నకు చేతినిండా పని.. రేవంత్ హామీ




చేనేత , పవర్ లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ హ్యాండ్లూమ్స్ వీవర్స్ సహకార సొసైటీ సంస్థ నిర్వహణపై శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి సీఎం రేవంత్ అధ్యక్షత వహించారు. ఆగస్టు 15 తర్వాత అన్ని విభాగాల్లో యూనిఫామ్స్ సమకూర్చే సంస్థలతో సమావేశం నిర్వహించాలని సీఎం కోరారు. ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ (హెల్త్) విభాగాల్లో ప్రభుత్వ సంస్థల నుంచే యూనిఫామ్స్ కు బట్టలను సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. ఇలా చేయడం వల్ల కార్మికులకు మరింత ఉపాధి అవకాశాలు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. మహిళా శక్తి గ్రూప్ సభ్యులకు యూనిఫామ్స్ రూపొందించేందు కు మంచి నాణ్యమైన వస్త్రాలు, ప్రత్యేక డిజైన్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. అసలైన కార్మికుడికి లబ్ది చేకూరేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సీఎం కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. చేనేత , పవర్ లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ హ్యాండ్లూమ్స్ వీవర్స్ సహకార సొసైటీ సంస్థ నిర్వహణపై శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి సీఎం రేవంత్ అధ్యక్షత వహించారు.

## రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ 2047 సాధ్యం



రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ 2047 సాధ్యమని ప్రధాని మోడీ అన్నారు. శనివారం ప్రధాని మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు చేపట్టాల్సిన ప్రణాళికపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాల అభివృద్ధి, దేశాభివృద్ధిపై తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రులు సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనేది ప్రతి భారతీయుడి ఆశయం అని చెప్పారు. అన్ని రాష్ట్రాల ఉమ్మడి కృషితో 2047 నాటికి వికసిత భారత్ కలను నెరవేర్చుకోగమని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్.. అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను రూపొందించాలని ఆకాంక్షించారు. 100 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహమ్మారిని ఓడించామని చెప్పారు. ప్రజలు ఉత్సాహం.. విశ్వాసంతో నిండి ఉన్నారని తెలిపారు. ఇదిలా ఉంటే ఈ సమావేశానికి ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దుమ్మా కొట్టడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇక ఎన్డీఏయేతర ముఖ్యమంత్రి అయిన మమతా బెనర్జీ సమావేశంలో మధ్యలోనే వాకౌట్ చేసి బయటకు వచ్చేశారు. తనకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని మీడియా ముందు వాపోయారు. మాట్లాడుతుండగా తన మైక్ కట్ చేశారని మండిపడ్డారు. ఇక ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ గైర్హాజరయ్యారు. ఇదంతా ఒకెత్తు అయితే.. ఎన్డీఏలో భాగస్వామి అయిన నితీష్ ఎందుకు హాజరు కాలేదన్నదే ఆసక్తిగా మారింది. సంకీర్ణ ప్రభుత్వంలో ఏదో జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఉగ్ర రూపం దాల్చిన గోదావరి



ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి వరద ప్రవాహం మళ్లీ పెరుగుతోంది. దీంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మళ్లీ రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. రెండు రోజులుగా తగ్గు ముఖం పట్టిన గోదావరి వరద ఉధృతి మళ్లీ క్రమేపీ పెరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 13.75 అడుగులకు నీటిమట్టం పెరగడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నది ప్రస్తుతం 53 అడుగులతో ప్రవహిస్తోంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గడిచిన వారం రోజుల్లో మూడు సార్లు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వరద ఉధృతి పెరుగుతుండటంతో మళ్లీ లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. స్థానిక ఎటపాక వాగు పొంగడం వల్ల లోతట్టు ప్రాంతాలైన కొత్త కాలనీలోని 36 కుటుంబాలను భద్రాచలం నన్నపనేని హై స్కూల్ లోని పునరావాస కేంద్రానికి తరలించారు.

# కావడి యాత్రలో ఎందుకీ రభస



ప్రతి ఏటా శ్రావణ మాసంలో హిందువులు పవిత్రంగా భావించే గంగా జలాన్ని హరిద్వార్ నుండి కావడిలో కాలినడకన తెచ్చి తమ గ్రామాలలోని శివాలయాల్లో అభిషేకం చేయటం కోసం భక్తులు ఢిల్లీ-హరిద్వార్ జాతీయ రాహదారిపై లక్షల సంఖ్యలో భక్తులు కాలి నడకన ప్రయాణించటం పరిపాటి. ఈ యాత్ర ఈనాటిది కాదు. శతాబ్దాలుగా సాగుతున్న యాత్ర. ఈ యాత్రలో పంజాబ్, రాజస్థాన్, హరియాణా, ఢిల్లీ, యూపీ, మధ్యప్రదేశ్, జార?ండ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా కావడి యాత్రలో పాల్గొంటారు. హరిద్వార్ నుండే కాకుండా గంగోత్రి, బిహార్‌లోని హజారీబాగ్ దగ్గర్లోని గంగా నది నుండి కూడా కావడి పాత్రల్లో జలాన్ని సేకరించటం శివాలయాల్లో అభిషేకాలు చేయటం పరిపాటి. కానీ ఈ ఏడు ఉత్తరప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ -హరిద్వార్ జాతీయ రహదారి పొడవునా వున్నా దాబాలు, హెూటళ్లు, పండ్లు, కూరగాయలు బండ్లపైన ఆఖరికి రేషన్ దుకాణాలపైన యజమానులు, అందులో పనిచేసే వర్కర్ల పేర్లు ప్రదర్శించాలని ఒక ఫర్మాన జారీ చేసింది. దీన్నిచూసి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఇదే ఆర్డర్ ఇచ్చింది. అయితే ఇలాంటి ఆర్డర్ ఇవ్వటంలో ఏ అంశాలు ఆ ప్రభుత్వాలను ప్రేరేపించినవో పరిశీలిస్తే.. ఇందులో రాజకీయ కోణం ఇమిడి ఉన్నట్టు తెలుస్తుంది.

### మతకలహాలు సృష్టించి..

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యూపీ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ప్రజలు బీజేపీకి ఊహించని ఫలితాలనిచ్చారు. ఈ యాత్ర మార్గంలో ఉన్నా సహరాన్‌పూర్ డివిజన్లో బీజేపీ తుడిచి పెట్టుకుపోయింది. అంతేకాకుండా షామిలి, ముజఫర్‌నగర్ సీట్లను ఇండియా బ్లాక్ గెలుచుకొంది. మీరట్‌లో మాత్రం బీజేపీ తక్కువ మెజారిటీ సాధించింది. కాంగ్రెస్ గెలుచుకున్న ముజఫ ర్‌నగర్ సీట్ హరిద్వార్ దగ్గర్లో ఉండటం, ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ హరిద్వార్‌ను అనుకోని ఉన్న మంగ్లర్, బద్రీనాథ్ అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ గెలవటంతో.. బీజేపీకి దిక్కుతోచని స్థితిలో త్వరలో యూపీలోని 10 సీట్లలో జరిగే ఉప ఎన్నికల్లో గెలవాలని మెజారిటీ, మైనారిటీ మధ్య విభజన తెచ్చి మతకలహాలు రెచ్చగొడితే తప్ప ఇది సాధ్యం కాదని కుట్ర పన్ని ఆహార పదార్థాలు విక్రయించే చోట యజమానుల పేర్లు రాయాలని ఉత్తర్వులిచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ముస్లిం యజమానుల వ్యాపారం క్లోజ్ చేసి ఇతరమతస్తుల బిజినెస్‌కు ఆర్థిక లాభం చేకూర్చడం ఈ ఉత్తర్వుల వెనక ఉన్న మతలబు అని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.


### ఎన్నో ఏళ్ల నుంచి..

2023 యాత్రలో మొత్తం కావడి యాత్రలో వివిధ ప్రాంతాల్లో సుమారు రెండు కోట్ల మంది భక్తులు పాల్గొన్నారు. అందులో కోటి మంది ఢిల్లీ - హరిద్వార్ జాతీయ రహదారి నుండే ప్రయాణించారు. ఈ మార్గంలో బీజేపీ నాయకుడు, చాందసవాది అయిన యాశ్వీర్ షామిలీ రోడ్డులో ఒక ఆశ్రమాన్ని నడుపుతున్నాడు. ఇది ముజఫర్‌నగర్ దగ్గర్లోని బాంగ్రాలో ఉంది. ఈయన మూడేళ్ల క్రితమే ఒక 50 దాబాలను గుర్తించి, వాటి యజమానులు ముస్లింలు అని, వాటిని శాకాహారం పేరుతో హిందూ దాబాలుగా నడుపుతున్నారని ఆ హెూటళ్లలో ఈ యాత్రికులు భోజనం చేస్తే కరప్ట్ అవుతారని.. కాబట్టి వాటిని యాత్ర జరిగినన్ని రోజులు మూసెయ్యడమో.. లేక ముస్లింల పేర్లను హెూటళ్లపై రాయడమో చెయ్యాలని ముజఫర్‌నగర్ పోలీసులకు పిటిషన్ ఇచ్చాడు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో ఆయన ధర్నాలు చేసి మతాన్ని రెచ్చగొట్టేలా ఆందోళనలు నిర్వహించి శాంతిభద్రతల సమస్యను సృష్టించాడు. దీంతో పోలీసులు 2022లో ముస్లిం హెూటళ్ల యజమానుల పేర్లు, వర్కర్ల పేర్లు సేకరించారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే హిందూ వర్కర్లు ముస్లింల దాబాల్లో, ముస్లిం వర్కర్లు హిందువుల దాబాల్లో పనిచేస్తున్నారు. అయినా 2023లో పోలీసులు ముస్లిం దాబాలను అనధికారంగా మూసివేయించారు. ఈసారి ఏకంగా యోగి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి హెూటళ్లు, దాబాలే కాకుండా పళ్లు, కూరగాయల తోపుడు బండ్లు, రేషన్ దుకాణాలపైన యజమానుల, వర్కర్ల పేర్లు ప్రదర్శించాలని ఉత్తర్వులు ఇచ్చింది. దీన్ని చూసి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఇదే తరహా ఉత్తర్వులు ఇచ్చింది. గమ్మత్తు ఏమిటంటే, ఎన్నో ఏళ్ల నుండి ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వారి సహకారాలను తీసుకోవటం, యాత్ర మార్గంలో ముస్లింలు మంచినీరు, మందులు, భోజనాలు ఏర్పాటు చేయటం అక్కడ జరుగుతూనే ఉంది.

### ఇతరులకు మేలు చేయడం కోసం..

హిట్లర్ నాజీ, ఫాసిస్ట్ ప్రభుత్వం పాలనలో కూడా విభజన బీజాలు నాటి 60 లక్షల మంది యూదుల ఉచకోతకు పాల్పడ్డ వైనం ప్రపంచం ఇంకా మరిచిపోలేదు. హిట్లర్ ఆనాడు జర్మనీ నేషనలిజం పేరుతో జర్మనీలోని యూదుల వ్యాపార కేంద్రాలన్నింటిపై నక్షత్రాన్ని ప్రదర్శించాలని, వారి శరీరంపైన వారి పేర్లు ప్రదర్శించాలని హుకుం జారీచేశారు. నక్షత్రం యూదు మత స్తుల గుర్తు.. ఆ గుర్తు ఆధారంగా యూదులను గుర్తించి వారి వ్యాపార కేంద్రాలను స్వాధీనం చేసుకోవటం ఆ తర్వాత వారిని నిర్బంధ కేంద్రాలకు పంపటం, 60 లక్షలమంది యూదులను హతమార్చడం, రెండు కోట్ల మంది ప్రజలు, సైనికులు ప్రాణా లు కోల్పోవటం చరిత్ర చెప్పే సత్యం. అలాగే యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ముస్లింల హెూటల్స్‌ను మూసెయ్యటం, వ్యాపారం జరగకుండా చూడటాన్ని ఇతర మతస్తుల దాబాలకు వ్యాపారం జరిగేలాగా చేయడం ఈ ప్రభుత్వాల ఆర్డర్లో ఇమిడిన అంశంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే.. ఈ ఆర్డర్ రాజ్యాంగ విరుద్ధమైనదని కొట్టివేస్తూ దాబాలు, హెూటల్స్ కేవలం శాకాహారమా? మాంసాహారమా? అని బోర్డులు తెలుపుతూ ప్రదర్శించాలని ఉత్తర్వులివ్వటం జరిగింది.

# క్రీడా కురుక్షేత్రమే ఒలింపిక్స్



జీవితంలో ముఖ్యమైన విషయం జయించడమే కాదు, బాగా పోరాడటం కూడా. ఇదే క్రీడలకు కూడా వర్తిస్తుంది. ఏ క్రీడ అయినా గెలుపొందడం కంటే పాల్గొనడం చాలా ముఖ్యమని ఆయన ప్రధాన సందేశం. ఒకవేళ ఓటమి చవి చూసినా క్రీడా స్ఫూర్తితో ఆ క్రీడను ఆస్వాదిస్తారు. ఆధునిక ఒలింపిక్స్ పితామహుడు పియరీ డి కూబెర్టిన్ ప్రధాన ఆశయం కూడా ఇదే. మొదటి స్థానంలో నిలబడటం అనే ఆత్రుత పక్కన పెట్టి పాల్గొనడం, బాగా ఆడటం క్రీడల ఆశావాద దక్కోణంగా క్రీడాకారులందరూ గుర్తించాలనేది ఒలింపిక్ క్రీడల ప్రధాన సందేశం. ప్రపంచాన్ని మార్చే శక్తి, స్ఫూర్తినిచ్చే శక్తి క్రీడలకు ఉంది. అంతే కాదు మరెవ్వరూ చేయని విధంగా ప్రజలను ఏకం చేసే శక్తి క్రీడలకు ఉంది. దీనిని నిరూపిస్తూ నిర్వహిస్తున్న క్రీడలే ఒలింపిక్ క్రీడలు. ఎన్నో క్రీడలు.. మరెన్నో దేశాలు.. ప్రపంచవ్యాప్తంగా అథ్లెట్లందరూ కలిసి పోటీపడే విశ్వ వేదిక ఒలింపిక్స్. ఆటలాడే ప్రతి దేశానికి ఆశల సౌధం అది! క్రీడాకారుల ప్రతి ఒక్కరి అంతిమ లక్ష్యం అది! పతకం నెగ్గి తమ దేశ జెండా ఎగురుతుంటే పోడియం మీద గర్వంతో రొమ్ము విరుచుకు నిలబడాలని కోరుకునే.. క్రీడా కురుక్షేత్రమే ఒలింపిక్స్ ఐదు ఖండాలను ఒక్కతాటిపైకి తెస్తూ.. నాలుగేళ్లకోసారి జరిగే ఈ ఆటల పండుగది దశాబ్దాల ఘన వారసత్వం.14 దేశాలు, 241 అథ్లెట్లతో మొదలైన ఆధునిక ఒలింపిక్స్ ఇప్పుడు 200 పైచిలుకు దేశాల నుంచి 11 వేల క్రీడాకారులతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా వేడుకగా మారింది. అందుకే ఒలింపిక్స్ విశ్వ వ్యాప్తంగా ఆదరణ పొందింది ఈ విశ్వ క్రీడల కోసం క్రీడా ప్రపంచం ఊపిరి బిగబట్టి చూస్తుంది. ఇందులో తమ క్రీడాకారులు ఆడాలని పతకాలు గెలవాలని, వేదికపై తమ దేశ జెండా ఎగరాలని ప్రతి దేశం కోరుకుంటుంది. మరెన్నో దేశాలు ఒట్టి చేతులతోనే తిరిగొస్తున్నాయి. అయినా పోటీ పడడమే గొప్ప అనుకుంటాయి. అంత గొప్పది ఒలింపిక్స్ విశ్వ క్రీడలకు 3000 ఏండ్ల చరిత్ర ఉంది. క్రీస్తుపూర్వం 776 లోనే ఒలింపిక్స్ ప్రారంభమైనాయి . క్రీస్తు శకం 393 తర్వాత ఆగిపోయాయి. వాటిని ప్రాచీన ఒలింపిక్ క్రీడలు గా పిలిచారు. మళ్లీ 1896లో మొదలై, నాలుగేళ్లకోసారి జరుగుతున్నాయి. వీటిని ఆధునిక ఒలింపిక్స్ అంటున్నారు. ఇవి ప్రపంచ యుద్ధాల సమయంలో (1914, 1940, 1944) ఆగిపోగా.. కరోనా కారణంగా ఒక ఏడాది ఆలస్యంగా మొదలయ్యాయి. ఒలింపిక్స్ పుట్టుక వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. క్రీస్తు పూర్వం ఎనిమిదో శతాబ్దంలో గ్రీకు సామ్రాజ్యంలోని రాజ్యాల మధ్య తరచూ యుద్ధాలు జరిగేవి. దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడేవాళ్లు. గ్రీకు సామ్రాజ్యంలో ఎప్పుడు అశాంతి ఉండేది. దాంతో, ఈ యుద్ధాలు ఆపి, రాజ్యాల మధ్య శాంతి నెలకొల్పాలని గ్రీకులు అనుకున్నారు. అందుకు రాజ్యాల మధ్య ఆటలు ఆడించడమే మంచిదని నిర్ణయించారు. అలా క్రీస్తు పూర్వం 776లో తొలిసారి దక్షిణ గ్రీసులో ఒలింపియా అనే ప్రాంతంలో ఆటల పోటీలను నిర్వహించారు. క్రమంగా దానికి ఒలింపిక్స్ అనే పేరొచ్చింది.

### యుద్ధాలను ఆపిన ఒలింపిక్స్

ప్రతి నాలుగేండ్లకోసారి నిర్వహించే ఈ ఈ క్రీడా పోటీలు జరిగేటప్పుడు యుద్ధాలు ఆపేవారు. ప్రజలు తమ పనులన్నీ పక్కన పెట్టి మరీ.. క్రీడలు జరిగే పట్టణానికి వచ్చేవాళ్లు. కానీ, రోమ్ చక్రవర్తి థియోడోసియస్ గ్రీస్ సామ్రాజ్యాన్ని జయించాక అన్ని ఉత్సవాలను నిలిపివేశాడు . దాంతో, క్రీస్తు శకం 393 లో ఒలింపిక్స్ కూడా ఆగిపోయినయ్. అయితే, ఫ్రాన్స్కు చెందిన చరిత్రకారుడు చార్లెస్ పియెర్ డి ఫ్రెడీ, బెరోన్ డి కోబర్టీన్ ఒలింపిక్స్ మళ్లీ మొదలు పెట్టేందుకు కృషి చేశారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)ని 1896లో స్థాపించారు. వీళ్ల కృషి వల్ల., ప్రాచీన క్రీడలు ఆగిన ప్రదేశం ఏథెన్స్ లోనే 1896లో ఆధునిక ఒలింపిక్స్ ప్రారంభమైనాయి ఈ క్రీడోత్సవంలో 14 దేశాలకు చెందిన 241 అథ్లెట్లు పోటీ పడ్డారు. వాళ్లంతా పురుషులే. పురాతన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు కూడా నాలుగేళ్లకోసారి గేమ్స్ నిర్వహిస్తున్నారు. ఆధునిక ఒలింపిక్స్ అధికారిక క్రీడలుగా గుర్తించగా... ఇప్పటిదాకా 28 సార్లు జరిగాయి. ప్రపంచ యుద్ధాల కారణంగా మూడు సార్లు రద్దయ్యాయి.


### రెండు కళ్లు చాలవు

పది, పదిహేను దేశాలు పోటీపడే క్రికెట్ వరల్డ్ కప్ టోర్నీనే హంగామాగా ఉంటుంది. అలాంటిది పదుల సంఖ్యలో జరిగే క్రీడలు ఒక్కచోట జరిగితే.. వందల దేశాలు, వేలాది మంది ఆటగాళ్లు ఒకే వేదికపై పోటీపడితే మామూలుగా ఉంటదా! పైగా, ఆ క్రీడోత్సవం నాలుగేళ్లకోసారి జరిగితే.. దానికోసం ఆతిథ్యమిచ్చే దేశం వేలాది కోట్లు ఖర్చు పెడితే.. పోటీల కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తుంటే చూడ్డానికి రెండు కళ్లు చాలవు! ఒలింపిక్స్ ఉండే ఆదరణ అది. ఎప్పట్లాగే, ఈసారి కూడా పారిస్ ఒలింపిక్స్ కోసం అంత ఆతృత. ఎవరెలా ఆడతారు ఏ దేశం హవా నడుస్తోంది ఎన్ని రికార్డులు బద్దలవుతాయనే లెక్కలేసుకున్నారు.

### ప్రపంచంలో అతిపెద్ద క్రీడా వేడుక

విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్ ఈ నెల 26 నుంచే. పారిస్ వేదికగా అంగరంగ వైభవంగా క్రీడలను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఎప్పట్లాగే ఎన్నో ఆశలతో భారత బృందం కూడా ఒలింపిక్స్‌కు సిద్ధమైంది. గత పర్యాయం తో పోలిస్తే ఈసారి ఒలింపిక్స్లో పోటీపడే అథ్లెట్ల సంఖ్య తగ్గింది. సంఖ్య తగ్గినా ఒలింపిక్స్ లో 124 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.. కాబట్టి ఈసారి టోక్యోకు దీటుగా పతకాలు సాధించగలమనే ధీమా భారత బృందంలో ఉంది. 2021లో జావెలిన్ త్రో లో స్వర్ణం సాధించి భారత అథ్లెటిక్స్ సువర్ణాధ్యాయాన్ని లిఖించిన నీరజ్ చోప్రా మరోసారి భారీ అంచనాలతో బరిలోకి దిగుతున్నాడు. గత క్రీడల్లో కాంస్యం సాధించిన హాకీ జట్టు ఈసారి పతకం రంగు మార్చాలనే పట్టుదలతో ఉంది. 2016, 2021లో నిరాశపరిచిన షూటర్లు ఈసారి పతకాలు కొల్లగొట్టాలనే కసితో ఉన్నారు. ఇంకా బ్యాడ్మింటన్, బాక్సింగ్, రెజ్లింగ్లోనూ పతకాశలు రేపుతున్న క్రీడాకారులు చాలామందే ఉన్నారు. మరి ఈ బృందం అంచనాలను అందుకుంటుందా పతకాల సంఖ్యను రెండంకెలకు తీసుకెళ్తుందా 'ఐక్యత మరియు స్థితిస్థాపకత'. అనే నినాదం తో పారిస్ వేదికగా జులై 26 నుండి జరగబోయే ఒలింపిక్స్‌లో క్రీడాభిమానులు, నిపుణుల అంచనాలకు అనుగుణంగా మన క్రీడాకారులు భారత్ పతాకాన్ని పారిస్ వినువీధుల్లో గర్వంగా ఎగురవేస్తారని, పతకాల పంట పండిస్తారని ఆశిద్దాం.

# రైతు 'పంట' పండించిన బడ్జెట్!



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లో రైతుకు, వ్యవసాయానికి పట్టం కట్టింది. కొత్త సంక్షేమ పథకాలు ఏవీ లేవని బడ్జెట్‌పై చర్చలో కేసీఆర్ విమర్శలు గుప్పించినప్పటికీ ఇది రైతు పంట పండించనున్న బడ్జెట్‌గా చెప్పాలి. వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు కేటాయించగా, రూ.2లక్షల రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లను అదనంగా కేటాయించారు. తొలిసారిగా రైతు కూలీలకు కూడా పట్టాలతో సంబంధం లేకుండా ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పడం ముదావహం. అలాగే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లను కేటాయించి మంత్రి నివ్వెరపరిచారు. సంక్షేమానికి రూ.40 వేల కోట్లు కేటాయించారు. దీంతో అప్పుల చెల్లింపుతో పాటు ప్రజా ప్రయోజనాలకు కూడా భారీగా వ్యయం చేయనున్నట్లు రాష్ట్ర బడ్జెట్ పేర్కొంది.

### ప్రధాన కేటాయింపులు..

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మొత్తం బడ్జెట్ వాల్యూ 2,91,159 లక్షల కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు, మూలధనం వ్యయం రూ.33,487 కోట్లుగా ఉంది. ఈ క్రమంలో వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు, సంక్షేమానికి రూ.40 వేల కోట్లు, సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు కేటాయించారు. ఇవే కాకుండా పంచాయతీరాజ్ శాఖకు రూ.29, 816 కోట్లు, విద్యాశాఖకు రూ.21,292 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.11, 468 కోట్లు. ఎస్టీ సంక్షేమానికి రూ.17,056 కోట్లు. ఎస్సీ సంక్షేమానికి రూ. 33,124 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.9200 కోట్లు, ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు, మొత్తం హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు రూ.1500 కోట్లు కేటాయించారు.

### ఫక్తు వ్యవసాయ బడ్జెట్

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. మొత్తం రూ.72,659 కోట్లను రైతాంగానికి కేటాయించింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఆ నిధులను వినియోగించనుంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యానవన పంటలు, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రుణమాఫీ తొలివిడతలో లక్ష వరకు రుణాలు ఉన్న అన్నదాతల అకౌంట్లలో నగదు జమ చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోపు 2 లక్షల మేర రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసింది. అలాగే తాము ఇస్తానన్న 15 వేల రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది. ఈ పథకానికి మార్గదర్శకాలు ఎలా ఉండాలనేది ఈ బడ్జెట్ సమావేశాల్లోనే.. చర్చించి తుది నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

### భూమి లేని రైతు కూలీలకు నజరానా..

రాష్ట్రంలో చివరి రైతు వరకు సంక్షేమ ఫలాలు అందలనేదే సర్కార్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఆర్థిక భద్రత కరువై పని దొరకని రోజుల్లో రైతు కూలీలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టాలు ఉన్న రైతులకే భరోసా నిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు లేని పేద రైతులను గాలికొదిలేసింది. వారందరినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతోంది. రైతు కూలీల ఆర్థిక, జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిచనున్నట్లు పేర్కొంది. ఈ పథకానికి కూడా ఈ సంవత్సరంలోనే శ్రీకారం చుట్టబోతున్నట్లుగా మంత్రి ప్రకటించారు. అయితే దేశ చరిత్రలో భూమి లేని పేద రైతులకు నగదు పంపిణీ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

### ఎలా గట్టెక్కిస్తారు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పులు పది రెట్లు పెరిగాయి తప్ప తెలంగాణ ఆకాంక్షలు తీరలేదని బడ్జెట్ సమర్పణ సందర్భంగా ఆర్థికమంత్రి ప్రకటించారు. బంగారు తెలంగాణ చేస్తామని అప్పుల తెలంగాణను మిగిల్చారని ఆరోపించారు. కోట్లాది ప్రజల ఆశల మేరకు ఉద్యోగాలు, నీళ్లు దక్కకపోగా ఒంటెద్దు పోకడలతో ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేశారని, అప్పుల పెరగడంతో పాటు బిల్లుల బకాయిలు భారీగా పెరిగాయని మంత్రి తెలిపారు. కొత్త ఉద్యోగాలు సృష్టించడానికి బదులు ఉన్న ఉద్యోగాలను కూడా ఇవ్వలేదని, జీతాలు పెన్షన్ చెల్లింపులు సైతం చేయలేని దుస్థితి ఏర్పడిందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ పరిస్థితుల్లో పదేళ్ల తర్వాత వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని మంత్రి చెప్పుకొచ్చారు. అయితే ఆరు గ్యారెంటీల అమలు విషయంలోనే మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వం వాటితోపాటు ప్రకటించిన భారీ స్థాయి నజరాలను ఎలా చెల్లిస్తుందనేదే అసలు సమస్య. కేంద్ర సహాయంపై ఆశలు కూడా ఆవిరవుతున్న వేళ.. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ సాహసోపేతమైన ప్రకటన అనే చెప్పాల్సి ఉంటుంది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆసరా పెన్షన్ల పెంపు, విద్యా భరోసా కార్డు, జాబ్ క్యాలెండర్ వంటి గుదిబండలను దాటుకుని రాష్ట్ర ప్రభుత్వం తన హామీలన్నింటినీ క్రమంగా నెరవేరుస్తుందని ఆశిద్దాం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com